


16వ పేజీలో..

# ప్రశాంత వాతావరణంలో వేడుకలను నిర్వహించుకోవాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 22, ఆగష్టు 2025 16 పేజీలు


# నూతన మద్యం పాలసీ.. ఖరారు



**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** ప్రభుత్వానికి వచ్చే ఆదాయ వనరులు ఎక్కువ శాతం ఎక్సైజ్ శాఖ నుండి వస్తాయి. ముఖ్యంగా మద్యం అమ్మకాలు, కొనుగోళ్ల ద్వారానే వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వచ్చి చేరుతుంది. మిగిలిన శాఖలతో పోలిస్తే ఎక్సైజ్ శాఖ ద్వారానే ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో ఆదాయం వస్తుందనడంలో సందేహం లేదు. నిబంధనల ప్రకారం ప్రభుత్వము నూతన మద్యం పాలసీని ప్రకటించింది. ఇక వరుస ఎన్నికలు జరగనున్నాయి. గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీలు, సింగిల్ విండో ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో గ్రామాల్లో మద్యం దుకాణాలకు కూడా మంచి గిరాకీ కలుగుతుంది.

- పెంచిన దరఖాస్తు ఫీజు
- రెండేళ్ల కాలానికి లైసెన్స్
- లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాలు
- రిజర్వేషన్ల నిర్ణయం
- ఎక్సైజ్ టాక్స్ ఆరు విడతలు గా చెల్లించాలి
- మండలాల్లో టెండర్లపై కొనసాగుతున్న చర్చలు



గత సంవత్సరం మాదిరిగానే రెండు సంవత్సరాల పాటు లైసెన్సు కల్పిస్తూ మద్యం దుకాణాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో ఏర్పాటు చేసిన వైన్స్ దుకాణాల గడువు కూడా ముగియవస్తుండడంతో ప్రభుత్వము ముందుగానే నూతన మద్యం పాలసీని ప్రకటించి విధివిధానాలపై స్పష్టత ఇచ్చింది. ఇప్పుడు కొనసాగుతున్న దుకాణాల లైసెన్స్ కాల పరిమితి నవంబర్ 30తో ముగుస్తుంది. ఈ క్రమంలోనే ప్రభుత్వము 2025 మద్యం టెండర్ విధానాన్ని ప్రకటించింది. 2025 డిసెంబర్ ఒకటి నుంచి 2027 నవంబర్ 30 వరకు రెండు

2 లో..



# ఊగిసలాటలో.. ఉత్తర్వులు

**భువనగిరి, ప్రభాతవార్త:** వారం రోజుల కిందట సహకార సంఘాలకు ప్రస్తుతం కొనసాగుతున్న పర్సన్ ఇంచార్జి కమిటీలను మరో ఆరు నెలలు కొనసాగేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన అందుకు సంబంధించిన మార్గదర్శకాలు కరవై ప్రభుత్వం నిర్ణయంకోసం ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల మేనేజింగ్ కమిటీల పదవీకాలం ముగిసిన చోట కొత్త కమిటీలు ఏర్పడే వరకు ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం, జిల్లా సహకారాధికారులు పర్సన్ ఇన్‌ఛార్జ్ వ్యక్తులను నియమించి సంఘాల నిర్వహణ చేపట్టాలి.

తెలంగాణ సహకార సంఘాల చట్టం ( టి సి ఎస్ 1964) లోని 32(7)(ఏ) సెక్షన్ ఆధారంగా జారీ అయిన ఈ ఉత్తర్వు ప్రకారం, పనితీరు లోపం ఉన్న కమిటీలు, చట్టబద్ధంగా అనర్హత పొందిన సభ్యులు లేదా సంఘం కార్యకలాపాలు సక్రమంగా నడపలేని పరిస్థితుల్లో, వారిని కొనసాగనీయకుండా ప్రత్యామ్నాయంగా ఇన్‌ఛార్జ్ నియమించేందుకు అధికారం పూర్తిగా జిల్లా సహకార శాఖ అధికారులకు కల్పించారు.

- గందరగోళంలో పర్సన్ ఇంచార్జిలు
- పిఎసిఎస్‌ల కమిటీలకు తాత్కాలిక పాలన
- జిల్లా సహకార శాఖ అధికారుల చేతుల్లో అధికారం
- డి సి ఓ లకు మరింత అధికారం




2 లో..



2వ పేజీలో..

# సీజనల్ వ్యాధులపై చిన్న పిల్లలకు సత్వర వైద్య సేవలు అందించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, ఆగస్టు 21:** సీజనల్ వ్యాధుల బారిన పడిన చిన్న పిల్లలకు సత్వర చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. అంతేకాక ఆయా వ్యాధులకు సంబంధించి వ్యాధి నివారణ మందులు

## నూతన మద్యం పాలసీ ఖరారు

(మొదటి పేజీ తరువాయి..)

సంవత్సరాల కాల పరిమితికి టెండర్ ఫీజులు కూడా ఖరారు చేస్తూ ప్రభుత్వము మద్యం పాలసీని ప్రకటించింది. ఈసారి మాత్రం టెండర్ ఫామ్ ఫీజును రెండు లక్షల రూపాయల నుంచి 3 లక్షలకు పెంచింది. ఒక్కసారిగా లక్ష రూపాయలు అదనంగాటెండర్ ఫామ్ రుసుము పెంచడంతో టెండర్లు వేసే వారిపై భారం పడనుంది. నూతన మద్యం పాలసీ విధానాన్ని ప్రభుత్వం ప్రకటిస్తూ ఈనెల 20న ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ప్రవేశపెట్టిన నియమ నిబంధనల ప్రకారమే టెండర్లను ఖరారు చేస్తారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు నల్లగొండ జిల్లాలో 33 మండలాలు యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు ఉన్నాయి. మండలాల విషయానికొస్తే ఒకటి నుంచి రెండు దుకాణాలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. గతాన్ని పరిశీలిస్తే ఏ మండలంలోనైనా రెండుకుమించి మద్యం దుకాణాలు లేవు. పట్టణాలు, మున్సిపాలిటీల పరిధిలో మాత్రం ఐదు నుంచి పది వరకు దుకాణాలు ఏర్పాటు చేస్తారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 99 మద్యం దుకాణాలు ఉన్నాయి. కొత్తగా వేసే టెండర్ల ద్వారా దుకాణాలు పెరగవచ్చు, తగ్గవచ్చు. టెండర్ దారులు దరఖాస్తులు చేసుకునే దాన్నిబట్టి ఉంటుంది. లైసెన్స్ కాలపరిమితిని మూడు సంవత్సరాలకు పెంచాలని చర్చించినప్పటికీ పలు కారణాల నేపథ్యంలో రెండు సంవత్సరాలు మాత్రమే ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయిస్తారు. ఐదువేల జనాభా లోపు ఉన్న మద్యం దుకాణానికి 50 లక్షలు గా ఉన్న ఆర్ సెట్ ను 2011 జనాభా లెక్కలకు అనుగుణంగా 6 స్లాబులు కేటాయించారు. 5 వేల నుంచి 50 వేల జనాభా గల దుకాణాలకు 55 లక్షల రూపాయలు, 50 వేల జనాభా నుంచి లక్ష జనాభా వరకు 60 లక్షలు, లక్ష నుంచి 5 లక్షల వరకు 65 లక్షల రూపాయలు, 5 లక్షల నుంచి 20 లక్షల జనాభా వరకు 85 లక్షల రూపాయలు రిటైల్ షాప్ ఎక్సైజ్ టాక్స్ గా నిర్ణయించారు. 20 లక్షల పైగా జనాభా ఉన్న నగరాలకు ఎక్సైజ్ టాక్స్ ను రూ. 1.10 కోట్లు వసూలు చేస్తారు. మున్సిపాలిటీలకు రెండు కిలోమీటర్ల వరకు ఆయా మున్సిపాలిటీలలో అమలు చేసే ఆర్ సెట్ స్లాబ్ వర్తిస్తుందని ప్రభుత్వము స్పష్టం చేసింది. సంవత్సరానికి ఎక్సైజ్ టాక్స్ ను లైసెన్స్ దారులు ఆరు విడతలుగా చెల్లించాలి. మొత్తము ఫీజులో 25 శాతాన్ని బ్యాంకు గ్యారెంటీ కింద 25 నెలలకు ఇవ్వాలి. వార్షిక పన్ను కంటే పది రెట్లు ఎక్కువగా మద్యం విక్రయాలు చేస్తే 10 శాతం టర్నోవర్ టాక్స్ వసూలు చేస్తారు. సెప్టెంబర్ రెండో వారంలోపే ప్రభుత్వము షెడ్యూల్ ప్రకటించి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు సమాచారం. దరఖాస్తుల స్వీకరణ పూర్తికాగానే పరిశీలన చేసి సక్రమంగా ఉన్న దరఖాస్తులను మద్యం దుకాణాల వారీగా బాక్సుల్లో వేసి దరఖాస్తుదారుల సమక్షంలో ఆయా జిల్లాల కలెక్టర్ల సమక్షంలో డ్రా తీస్తారు. లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడం జరుగుతుంది. అక్టోబర్లో డ్రా పద్ధతిలో దుకాణాలను కేటాయించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దుకాణాల కేటాయింపులో రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. గౌడ సామాజిక వర్గానికి 15!!, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు ఐదు శాతం రిజర్వేషన్లను కల్పించనున్నారు. గతంలో కూడా ఇదే రిజర్వేషన్ విధానాన్ని అమలు చేశారు. అదేవిధంగా మద్యం దుకాణాలకు అనుబంధంగా వాకిన్ స్టోర్స్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. ఇందుకుగాను రుసుము 5 లక్షల రూపాయలు చెల్లించాలి. ఈ స్టోర్స్ లో వాటర్ బాటిల్స్, ఐస్, గ్లాసులు, తినుబండారాలను విక్రయిస్తారు. అంతేకాకుండా వైన్ షాప్ నకు అదనంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసే ఒక్కో షాప్ పై సంవత్సరానికి 5 లక్షల రూపాయల ప్రత్యేక రిటైల్ ఎక్సైజ్ టాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. ఇక గ్రామాల్లో, పట్టణాల్లో హడావుడి ప్రారంభమైంది. పలువురు కలిసి టెండర్ వేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. పైసలతో కూడిన వ్యవహారం కావడంతో ఒక్కరే పెద్ద మొత్తంలో పెట్టుబడి భరించలేరు కాబట్టి పలువురు కలిసి ఒకరి పేరు మీదనే టెండర్ వేసుకునేలా చర్చించుకుంటున్నారు. గ్రామాలలో ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్యం పాలసీ పై చర్చ జరుగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరిగే అవకాశం ఉండడంతో మద్యం దుకాణాల నిర్వహణ కూడా కొందరి నాయకులకు అవసర పడుతుంది. ఈ క్రమంలోనే చర్చలు జరుగుతున్నాయి.



## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి**

**- కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, ఆగస్టు 21 – ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. గురువారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డ్ గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. కుక్క కాటు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు., ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. వివిధ సమస్యలతో ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ రాధా మోహన్, డ్యూటీ డాక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఊగిసలాటలో అధికారిక ఉత్తర్వులు

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో సహకార సంఘం చట్టం నిబంధనలను విస్మరించి నిధుల దుర్వినియానికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న కొంతమంది పర్సన్ ఇంచార్జి చైర్మన్ లకు ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ప్రత్యేక ఉత్తర్వులతో పదవి గండం వీడని వాతావరణం కనిపిస్తుంది . ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో మేరకు రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ ఆర్ సి నెంబర్ 87 19 ద్వారా ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్న మార్గదర్శకాలను అమలుచేసేలా మరింత స్పష్టతనివ్వడానికి బుధవారం రాష్ట్రస్థాయిలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల సహకార శాఖ అధికారులతో రాష్ట్ర కో ఆపరేటివ్ కమిషనర్ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు . జీవో నెంబర్ 386లో పేర్కొన్న మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాల్సిందేనంటూ జిల్లా సహకార శాఖ అధికారులకు ఉత్తర్వులు అందడంతో పదవి వేటుకు గురయ్య కమిటీల చిట్టాను సేకరించే పనిలో నిమగ్నం అయ్యారు .ఇదిలాఉంటే పిఎసిఎస్ కమిటీల పదవీకాలం ముగిసిన సందర్భంలో కొత్త కమిటీలు ఏర్పడే వరకు జిల్లా సహకారాధికారులు ఇన్‌ఛార్జ్‌లను నియమించాల్సిన అవసరం ఉంది.పనితీరు లోపం గాని, చట్టపరమైన అనర్హతల కారణంగాని పూర్వ కమిటీలను తొలగించే అధికారాన్ని ప్రభుత్వం ఇటీవల సహకార శాఖ అధికారులకు బదిలీ చేయడంతో ఆరోపణలు ఎదుర్కొంటున్న సహకార సంఘాల పర్సన్ ఇంచార్జి చైర్మన్ల కు పదవి గండం తప్పేటట్లు లేదు.ఉత్తర్వులు లేకుండానే పదవుల్లో కొనసాగింపు...పర్సన్ ఇంచార్జి కమిటీల పదవి కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ అందుకు సంబంధించిన మార్గదర్శకాలు కరవు అయ్యాయి .దీంతో ప్రస్తుత కమిటీల పదవీకాలం ఈనెల 14తో ముగిసినప్పటికీ పొడిగించిన కమిటీ తిరిగి కొనసాగేలా ప్రత్యేక ఉత్తర్వులు జారీ కాకపోయినా పర్సన్ ఇంచార్జి చైర్మన్లు మాత్రం యధావిధిగా పరిపాలన కొనసాగిస్తూనే ఉండడం గమనర్హం. సహకార సంఘాలపై ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయం...తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, తెలంగాణ రాష్ట్ర సహకార వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు ల పరిపాలన కొనసాగింపుకు సంబంధించి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరగకపోవడంతో, ప్రస్తుత పర్సన్ ఇంచార్జి కమిటీల పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్రవ్యాప్తంగా పిఎసిఎస్ ,డిసిసిబిల వంటి సహకార సంఘాల ఎన్నికలు జరగకపోవడంతో గతంలోనే ప్రస్తుత మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులను పర్సన్ ఇంచార్జిగా నియమించారు.

వీరి పదవీ కాలం ఆరు నెలలు లేదా ప్రభుత్వం కొత్త ఆదేశాలు ఇచ్చేవరకు కొనసాగించాలన్నది 2024 ఫిబ్రవరిలో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.అయితే, జిల్లాల వారీగా పునర్వ్యవస్థీకరణ, రెవెన్యూ మండలాల పునర్విభజన వంటి అంశాల కారణంగా ఎన్నికల నిర్వహణకు ఆటంకం ఏర్పడింది.కమిషనర్ !! రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్, హైదరాబాద్ వారు ప్రభుత్వాన్ని మరోసారి అభ్యర్థించారు.2025 ఆగస్టు 14 తర్వాత కూడా ఎన్నికలు జరపడం సాధ్యం కాదని, అందువల్ల పర్సన్ ఇంచార్జి కమిటీల పదవీ కాలం కొనసాగించాలని నివేదిక సమర్పించారు. ప్రభుత్వం దీనిపై పరిశీలన జరిపి, ప్రస్తుత పర్సన్ ఇంచార్జి కమిటీలు ఎన్నికలు జరిగేవరకు కొనసాగాలనే ఉత్తర్వులు జారీ చేసింది.

## తప్పు చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటాం

**గరిడేపల్లిలో జరిగిన ట్యాంపరింగ్ పై స్పందించిన కలెక్టర్**

**గరిడేపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త**

గరిడేపల్లి రెవిన్యూ కార్యాలయంలో పహానిలో పట్టాదారు పేరు మార్చిన సంఘటనపై పత్రికల్లో వచ్చిన కథనాలపై జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ తీవ్రంగా స్పందించారు. ఈ విషయంపై గురువారం రాత్రి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రెవెన్యూ కార్యాలయంలో రికార్డులు పేరు మార్చిన విషయంపై చర్యలు తీసుకోవాలని, తప్పు చేసిన వారిపై పోలీసు కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించామని ఆయన తెలిపారు. గదేపల్లి మండలంలోని కల్మలచెరువు రెవెన్యూ శివారులో ఉన్న భూమికి సంబంధించిన ఒక మహిళ పేరును వైట్నర్ తో తొలగించి మరొక పేరును పహానిలో రాసిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై రెండు రోజుల క్రితం గరిడేపల్లి తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ అంశంపై తక్షణమే చర్య తీసుకుని కేసు నమోదు చేయమని తహసిల్దారుని ఆదేశించినట్లు వివరించారు. తాసిల్దార్ కార్యాలయంలో ఎవరి ప్రమేయంతో ఈ తప్పు జరిగిందో విచారణ చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. తప్పు చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## సీజనల్ వ్యాధులపై చిన్న పిల్లలకు సత్వర వైద్య సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ముందే సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.చిన్న పిల్లలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తల్లిదండ్రులలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. గురువారం ఆమె ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించి చిన్న పిల్లల వార్డును ఆకస్మికంగా తనిఖీ చేశారు. చికిత్స పొందుతున్న చిన్న పిల్లలను పరిశీలించిన అనంతరం వారి వివరాలను ఆసుపత్రి సూపరింటిండెంట్ అరుణ కుమారి, చిన్న పిల్లల విభాగం అధిపతి డాక్టర్ వందనలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులతో ముఖ్యంగా జ్వరం తో ఆసుపత్రిలో చేరిన పిల్లలకు సంబంధించి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ కేసుల వివరాలను అడిగారు. సీజనల్ వ్యాధులతో వచ్చిన చిన్న పిల్లలకు తక్షణ చికిత్స అందించాలని, ఇందుకు అవసరమైన మందులు ఎప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ముందు జాగ్రత్తగా ఆసుపత్రిలో ఉన్న మందులు, ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ నగేష్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ స్వరూపా రాణి, తదితరులు ఉన్నారు.

# యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు

ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే లింగయ్య



**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 21** నకిరేకల్ మండల కేంద్రంలోని తాటికల్ సింగిల్ విండో కార్యాలయం వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులతో మాట్లాడిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య యూరియా కోసం ఎండలో నిలబడ్డ రైతులు, చంటి పిల్లలతో వచ్చిన మహిళా రైతులు, లైన్లో చెప్పులు, ఆధార్ కార్డ్ లు పెట్టి యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతన్నల బాధలు తెలుసుకున్నారు,ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మాయమాటలతో తెలంగాణ ప్రజానీకం మోసపోయింది,ప్రజా అవసరాలు తీర్చాలనే ముందు చూపు లేని దద్దమ్మ ప్రభుత్వం రేవంత్ రెడ్డిది,కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్నివర్గాల ప్రజలు నష్టపోతున్నారు,కాంగ్రెస్ ప్రభుత్వానికి సాగునీరు అందించే సోయి లేదు, యూరియా సరఫరా చేసే సోయి లేదు, పండించే పంటను కొనుగోలు చేసే సోయి లేదు,దళారి వ్యవస్థతో, దగాకోరు మాటలతో ప్రభుత్వం పబ్బం గడుపుతోంది,రైతులను అన్ని విధాలుగా మోసం చేసిన దౌర్భాగ్యపు ప్రభుత్వం రేవంత్ రెడ్డిది, కేసీఆర్ హయాంలో పది సంవత్సరాల్లో యూరియా కొరత రాలేదు,రైతులకు యూరియానే ఇవ్వలేని దద్దమ్మ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి అర్హుడే కాదు ఎరువుల కొరత లేదు అనే సీఎం కి, మంత్రులకు ఎరువుల సరఫరా చేసే ఏదైనా ఒక సొసైటీ దగ్గరికి వెళ్లి నిలబడే దమ్ముందా,యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతుల ముందు వెళ్ళి నిలబడితే మీ ఎమ్మెల్యేలను, మంత్రులను ప్రజలు చెప్పులతో కొడతారు,గత 10 సంవత్సరాలలో ఉన్న అధికారులే ఇప్పుడు ఉన్నారు, అప్పుడు ఉన్నంత భూమే ఇపుడు ఉంది, అప్పుడు వేసిన పంటలే ఇప్పుడు వేసినా యూరియా కొరత ఎందుకు వచ్చిందో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి,అపుడు కేసీఆర్ ఇచ్చిన యూరియాను ఇప్పుడు రేవంత్ రెడ్డి ఎందుకు ఇవ్వలేక పోతున్నాడో సమాధానం చెప్పాలి,కేసీఆర్ హయాంలో ఒక్క సొసైటీలో ఎప్పుడు కూడా 1000లీగ్బి కంటే తక్కువ ఎరువులు లేవు,కానీ ఇప్పుడు అవే సొసైటీలో ఈ సంవత్సరం 400లీగ్బి ఎరువులు మాత్రమే ఉన్నాయి,కాంగ్రెస్ హయాంలో ఇప్పుడు 25 శాతం యూరియా కూడా అందుబాటులో లేదు,ఎరువుల కొరత లేదు అని సిగ్గులేకుండా సీఎం ప్రచారం చేస్తున్నాడు వేలమంది రైతులు రోజుల తరబడి యూరియా కోసం తల్లడిల్లుతుంటే రాష్ట్రంలో అసలు యూరియా కొరత లేనట్లు, కృత్రిమ కొరత సృష్టించా రని పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నాడు రేవంత్ రెడ్డి,రేవంత్ రెడ్డి వారానికి ఒకసారి డిల్లీకి ఎందుకు వెళుతున్నడో ఎవరికి మూటలు అప్పజెపుతున్నాడో సమాధానం చెప్పాలి,కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను గ్రామాల్లో ఉరికించి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి,రేవంత్ రెడ్డి, వారి మంత్రులు డిల్లీకి వెళ్ళి మోడీ కాళ్ళు మొక్కి అయిన సరే రైతులకు సక్రమంగా యూరియా సరఫరా చేయాలీ, రైతుపైన నిజమైన ప్రేమ, వారిపై చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలోనీ రైతన్నకు కన్నీరు రానివ్వకండి, లేదంటే రైతులకు యూరియా ఇవ్వలేమని రైతులకు క్షమాపణ చెప్పి ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి,ధర్నా కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రాచకొండ శ్రీనివాస్, నాగేశ్వరరావు, పల్లె విజయ్, వార్డ్ కౌన్సిలర్లు నాయకులు, రైతులు, తదితరులు, ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# పెద్దవాగు కాలువలో పడి వ్యక్తి మృతి

*నిడమనూరు ప్రభాతవార్త ఆగస్టు 21*





మండలం చెందిన ఆవుల రామ్మూర్తి శ్రీ/ని కోటయ్య, వయసు 55 సంవత్స రాలు, కులం, మున్నూరు కాపు గ్రామం,సూరెపల్లి అతను మంగళ వారం సాయంత్రం పూట పొలం కాడికి బయలుదేరి ఇంటికి రాకపోవడంతో బుధవారం ఆయన కుమారుడైన ఆవుల కోటేశ్వరరావు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన దరఖాస్తు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్నారు. గురువారం మధ్యాహ్నం 12:30 సమయంలోసూరెపల్లి గ్రామం శివారులో ఉన్న చెక్ డాం సమీపంలోని పెద్దవాగు వద్ద అతని మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో కనపడ్డది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంఘటన స్థలాన్ని హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి, సందర్శించి నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పీఎంఈ నిర్వహించినట్లు తెలిపారు. . మృతుడు చెక్ డాం దాటుతుండగా ప్రమాదవశాత్తు పాడుజారి మునిగి మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని తన కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు నిడమనూరు ఎస్సై ఉప్పు సురేష్ తెలిపారు.

# నూతన ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

ఏపీఎం రాజేశ్వరి



**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఆగస్టు 22:** మండల కేంద్రంలో ని మహిళా సమాఖ్య లో గురువారం ఏపీఎం రాజేశ్వరి డిఆర్ డిప సెర్ప్ మహిళా సంఘాల లో ఉన్నటు వంటి పేద మధ్య తరగతి పిల్లల కి ప్రస్తుతం ఉన్నటువంటి అవసరాలకి అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ ఏ టీ సి టాటా టెక్నాలజీ సంస్థల తో లతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా 65 ప్రభుత్వ ఐటిఐ లను ప్రపంచ స్థాయి అడ్వాన్స్ టెక్నాలజీ గా మార్చేసింది అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యాధునిక పరిశ్రమలో ఉండే మిస్సినరీ నిపుణులయిన అధ్యాపకులు ప్రాక్టికల్స్ లేర్నింగ్స్ తో ప్రారంభం అయింది అన్నారు మండల పరిధిలో ని నిరుపేద మధ్య తరగతి వారికీ సుదీర్ఘ అవకాశం కలిపించి అన్నారు.ఇందులో భాగంగా ఆరు కోర్సు లను ఫేజ్ 3అడ్మిన్ ప్రారంభం అయింది అన్నారు. మీకు అనుగుణంగా ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండ్రస్టియల్ రోబోటెక్ డిజిటల్ మ్యానుఫాక్చరింగ్, మ్యానుఫాక్చరింగ్ ప్రోసెస్ కంట్రోలర్ ఆటోమెషన్, అడ్వాన్స్ సి ఎన్ సి మిస్సెనింగ్ టెక్నీషియన్, బేసిక్ డిజైన్ వర్చువల్ వెరిఫెయిర్ మెకానిక్, ఎలక్ట్రికల్ వెహికల్ మెకానిక్. కోర్సు లు అందుబాటులో కలవు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అన్నారు. ఈ కార్యక్రమం లో సీసీ లు విజయ్ తంగామణి కార్యాలయం సిబంది పార్వతి మరియమ్మా వి ఏ లు బ్రహ్మచారీ పాల్గొన్నారు

# డిండిలో కన్నుల పండుగగా పోచమ్మ బోనాలు

*డిండి, ఆగస్టు 21, ప్రభాతవార్త,*



మండల కేంద్రంలోని పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి కోట మైసమ్మ దగ్గర నైవేద్యం సమర్పించి బోనాలతో మహిళలు అలంకార ప్రాయంతో బోనమెత్తుకొని ఊరేగింపుగా అమ్మవారికి మొక్కు సమర్పించు కున్నారు.తమ పిల్లా పాపలను, కుటుంబాలను చల్లగా చూడాలంటూ వేడుకున్నారు. ఈ సందర్భంగా రోజంతా కార్యక్రమాలలో కన్నులు పండుగ నిర్వహించారు. తొలుత ఉదయం 7 గంటలకు గ్రామ పొలిమేర లో ఉన్న దేవతలకు నైవేద్యం సమర్పించారు. ఆ తర్వాత పోచవ్వకు పంచామృతంతో అభిషేకాలు, పోచమ్మ, కోట మైసమ్మ, బొడ్రాయి దగ్గర నూతన వస్త్రాలంకరణ, బోనాల సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు ఎంతో కన్నుల విందుగా నిర్వహించారు. మధ్యాహ్నం కోట మైసమ్మ వద్ద శాలివాహనులు(కుమ్మరి), బైండ్ల వారిచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం బలి హరణ కార్యక్రమము నిర్వహించారు. సాయంత్రం బొడ్రాయి వద్ద పోతురాజులు, ప్రత్యేక వేషధారణ (అమ్మవారి వేషం రాక్షసివేశం తో డిండి గ్రామ పురవీధుల్లో అంగరంగ వైభవంగా డప్పులు, మేళతాళాల మధ్య బొడ్రాయి నుంచి పోచమ్మ గుడి వరకు ఊరేగింపు నిర్వహించి తదనంతరం పోచవ్వకు నైవేద్య సమర్పించారు. డిండి బోనాలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున యువత మహిళలు పాల్గొని అమ్మవారిని తరించారు.

# యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నూకల వెంకట నారాయణ రెడ్డి





**చిట్యాల రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నూకల వెంకట నారాయణ రెడ్డి ఆరోపించారు. గురువారం చిట్యాల శివారులోని ఓ హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఖరీఫ్, రబీ సీజన్లలో మిగులు నిల్వలను సకాలంలో కేంద్రానికి లెక్క చూపకుండా దారి మళ్లించిందని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ముందస్తు అంచనాలు లేకుండా నివేదికలు పంపకపోవడం, ఆ తరువాత తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కేంద్రంపై నెపం వేయడం రాష్ట్ర ప్రభుత్వ దుర్నీతి అని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని యూరియా కోసం అష్టకష్టాలు పడేలా చేసి అవస్థలకు గురిచేస్తోందని విమర్శించారు. ఒక యూరియా బస్తాపై రూ.2,450 సబ్సిడీ కేంద్రం భరిస్తుందని, ఇప్పటివరకు రాష్ట్రానికి సుమారు రూ. 70 లక్షల కోట్ల సబ్సిడీ అందించినట్టు వివరించారు. అయినప్పటికీ రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయకుండా ఇబ్బందులు పెడితే, పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మైల నరసింహ, చిట్యాల మండల అధ్యక్షుడు పీకె వెంకన్న తదితరులు ఉన్నారు.

# 130వ రాజ్యాంగ సవరణ బిల్లుతో అవినీతిపరుల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి


**నల్గొండ టౌన్ ఆగస్టు 21, ప్రభాతవార్త:** పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన 130వ రాజ్యాంగా సవరణ బిల్లులో కూడిన అంశాలపై ముప్పై రోజులు, జైలు జీవితం గడిపిన ,లేదా ఐదు సంవత్సరాల కాల పరిమిత శిక్ష పడిన ప్రధానమంత్రి ,కేంద్ర మంత్రులు, ముఖ్య మంత్రులు, మంత్రులకు తక్షణమే ఉద్వాసన పలికే చట్టం కేంద్రం ప్రభుత్వం అమలు చేసే తరుణంలో కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం సిగ్గుచేటని, వారి గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని విమర్శించిన బిజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్..ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు ప్రజాస్వామ్యంపై ప్రజలకు విశ్వాసం కలిగించే దిశగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి వర్యులు అమిత్ షా పార్లమెంటులో ప్రవేశపెట్టిన 130వ రాజ్యాంగా సవరణ బిల్లులో నూతనంగా మూడు నూతన చట్టాలను సంబంధిన అంశాలను లోక్ సభలో ప్రవేశ పెట్టగా కాంగ్రెస్ పార్టీకి చేందిన సభ్యులు ఈ బిల్లును వ్యతిరేకించడం దురదృష్టకరం అని రవిగౌడ్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అనేక కుంభకోణం కుంభకోణాలకు పాల్పడినటువంటి కాంగ్రెస్ పార్టీ లోక్సభలో 130వ రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకోవడం సిగ్గుచేయడానికి విమర్శించారు.దేశవ్యాప్తంగా ఈ యొక్క బిల్లుకు,మేధావుల, ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని తెలియజేస్తూ మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# కురుస్తున్న భవనంతో అవస్థలు : విద్యార్థులకు తప్పని తిప్పలు

**నడిగూడెం, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
మండలంలోని సిరిపురం ప్రాథమిక పాఠశాల భవనం అధ్వానంగా తయారైంది. పాత భవనం కావడంతో పలు తరగతి గదుల్లో పై భాగము పెచ్చులూడి కురుస్తుంది. వర్షాలు కురిసినప్పుడల్లా కురిసి వర్షపు నీరు తరగతి గదుల్లో చేరడంతో విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు 53 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్లుగా ఉపాధ్యాయులు కూడా పనిచేస్తున్నారు. కానీ వర్షాలకు కురుస్తుండడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. వర్షం కురిసినప్పుడల్లా విద్యార్థులను కురవని గదులలో కూర్చోబెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. భవన మరమ్మతులు జరిపించాలని విద్యార్థులు తల్లిదండ్రు లు కోరుతున్నారు. ఏళ్ల క్రితం నిర్మించిన భవనాన్ని తాత్కాలిక మరమ్మతులు జరిపి వదిలేస్తున్నారు.



అనతి కాలంలోనే తిరిగి యథాస్థితికి చేరుతుంది. ఇది ఇలా ఉండగా పాఠశాలలో మధ్యాహ్నం భోజనం గది అధ్వానంగా తయారయింది. వర్షం కురిస్తే వరద నీరు భోజనం గదిలోకి ప్రవహిస్తున్నాయి. దీంతో గదిలో భద్రపరిచిన సరుకులన్నీ తడిసిపోతున్నాయి. ఉపాధ్యాయ సహకారంతో ప్రస్తుతం తాత్కాలికంగా రేకుల షెడ్డు వేసి దాని కింద మధ్యాహ్నం భోజనాన్ని తయారు చేస్తున్నారు. మధ్యాహ్న భోజన శాల నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భోజన పథక నిర్వహణ కమిటీ సభ్యులు కోరుతున్నారు.




అదేవిధంగా పాఠశాల భవనమరమ్మతులు జరిపించాలంటున్నారు. ఉన్నత పాఠశాలలో కూడా తరగతి గదుల నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది. బిల్లులు చెల్లించక కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే వదిలేసి వెళ్లారు. దీంతో పాత భవనంలోనే కొన్ని తరగతులను నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. అసంపూర్తిగా ఉన్న తరగతి గదుల నిర్మాణము పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## స్టాక్ రిజిస్టర్ లను సక్రమంగా నమోదు చేయాలి

తహసిల్దార్ జి.చంద్రశేఖర్

**మునగాల,ఆగస్టు 21 ,ప్రభాతవార్త :**



ఎరువుల పురుగుమందుల దుకాణదారులు స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నమోదు చేయాలని తాసిల్దార్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం మునగాల లో ని గ్రోమోర్ సెంటర్ ఎరువుల దుకాణాన్ని తహసీల్దార్ జి.చంద్రశేఖర్, వ్యవసాయ అధికారి బి.రాజు, ఎస్సై బి.ప్రవీణ్ కుమార్ సమిష్టిగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన గ్రోమోర్ సెంటర్ లోని ఎరువుల స్టాక్ రిజిస్టర్ లను, బిల్ బుక్ లను, ప్రస్తుతం ఉన్న యూరియా ఎరువుల నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులతో ఎంఆర్పి ధరల గురించి అడుగగా, యూరియా ను 266 రూపాయలకే ఇస్తున్నట్లు తెలిపినట్టు చెప్పారు. అనంతరం నానో యూరియా వాడకం, ఉపయోగాలు పై రైతులకు అవగాహన కల్పించారు. మునగాల మండలంలో 1120 బాటిల్ల నానో యూరియా అందుబాటులో ఉందని అన్నారు. ప్రస్తుతం కొక్కిరేణి, మునగాల, తాడ్వాయి సహకార సంఘాలలో యూరియా అందుబాటులో ఉందని, రైతులు తప్పనిసరిగా యూరియా బస్తాలతో పాటు నానోయూరియా బాటిల్ కొనుగోలు చేయాలని, పిచికారి చేయటం అలవాటు చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమం లో గ్రోమోర్ సెంటర్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అంశాలపై అవగాహన

**నడిగూడెం, ఆగస్టు 21, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన నడిగూడెంలో జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు నిర్వహించిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం లో సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. సామాజిక అంశాలపై పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ప్రజలకు చట్టాల అమలు, జైలు శిక్షలు, వ్యక్తుల సత్ప్రవర్తన అంశాల గురించి వివరించారు. జిల్లా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న ప్రజా భరోసా కార్యక్రమాల సందర్భంగా గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి వచ్చామని, ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని, క్షణికావేశంతో స్వార్థంతో అత్యాశతో ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని నేరాలకు పాల్పడవద్దని కోరారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గ్రామంలో నిఘా ఉంచాం అన్నారు. గ్రామం శాంతియుతంగా ఉంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందని యువత భవిష్యత్తులో సన్మార్గంలో నడుస్తారని అన్నారు. సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. మహిళలను గౌరవించాలని మహిళల పట్ల దాడులకు పాల్పడకూడదని కోరారు. నేర్వాలకు పాల్పడితే జీవితం జైలు పాలవుతుందని చట్టాలు బలోపేతంగా ఉన్నాయని ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు ఉపకార వేతనాలు

**నడిగూడెం, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
ప్రతిభ కలిగిన విద్యార్థులకు విద్యార్థి విజ్ఞాన్ మంథన్ పేరుతో పరీక్షలు నిర్వహించి ఉపకార వేతనాలను ఇవ్వనున్నారు. ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు ప్రతిభ పరీక్షల్లో పాల్గొనే అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 30 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు. పరీక్ష ఫీజు 200 రూపాయలు చెల్లించాలి. పాఠశాల, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో పరీక్షలు నిర్వహిస్తారు. జూనియర్, సీనియర్ రెండు విభాగాలుగా విభజించి పరీక్షలు నిర్వహిస్తారు. ఆరో తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులను జూనియర్లుగా, పదవ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులను సీనియర్లుగా పరిగణిస్తారు. తెలుగు హిందీ ఇంగ్లీష్ తో పాటు 14 భాషల్లో పరీక్షలు నిర్వహిస్తారు. టెలిఫోన్, ట్యాబ్, ల్యాప్టాప్, డెస్క్ టాప్ దేనినైనా ఉపయోగించుకోవచ్చు. 90 నిమిషాల్లో 100 ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. జూనియర్లకు అక్టోబర్ 28 నుంచి నవంబర్ 2 వరకు సీనియర్లకు నవంబర్ 19 నుంచి 23 వరకు ఇష్టమైన రోజుల్లో పరీక్ష రాయవచ్చు. 2026 జనవరి నాలుగున రాష్ట్రస్థాయి జనవరి 30న జాతీయస్థాయి పోటీలు నిర్వహిస్తారు. పాఠశాల స్థాయిలో 18 మందిని ఎంపిక చేస్తారు. జిల్లాస్థాయిలో సబ్జెక్టుకు ముగ్గురు చొప్పున ఎంపిక చేస్తారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన మొదటి ముగ్గురికి వరుసగా 5000 వేలు, 3000 వేలు, 2000 వేలు నగదు బహుమతి అందజేస్తారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన ముగ్గురికి 25000 వేలు, 15000 వేలు, 10000 వేలు అందజేస్తారు. సంవత్సరానికి నెలకు 2000 రూపాయలు ఉపకార వేతనం చెల్లిస్తారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## శాంతియుత వాతావరణం లో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి


ఎస్ ఐ. ప్రవీణ్ కుమార్

**మునగాల ఆగస్టు 21 ప్రభాతవార్త :**



ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని ఎస్ ఐ.ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమ నిబంధనల పై అవగాహన సమావేశం ఏర్పాటు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే అని అన్నారు. ప్రతీ మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నిర్దేశించిన సమయనికి నిమర్జనం పూర్తి చేయాలని గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలని గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను వివరాలు అందుబాటులో ఉంచాలన్నారు. నిబంధనల మేరకు ఏర్పాటుచేసి పోలీసులకు సహకరించాలని కోరారు.

## కోదాడ



## చట్టాలపై ప్రజా చర్చ జరగాలి

**నడిగూడెం, ఆగస్టు 21, ప్రభాతవార్త:**



దేశంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు ప్రజాస్వామ్య భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. అవినీతిని అరికట్టడము ఎంత అవసరమో ప్రజాస్వామ్య రక్షణ అంతే ముఖ్యమని విశ్వసిస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో బిల్లులు, చట్టాలు వేగంగా పాస్ చేయకుండా ప్రజా చర్చ చేయాలని సూచించారు. ప్రజా చర్చ చేయకుండా చట్టాల రూపొందించడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకతను పాటించాలన్నారు. పార్లమెంటు లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లులో 31 రోజులు జైలు శిక్ష అనుభవిస్తే ప్రజాప్రతినిధి పోయినట్లేనని అన్న ప్రతిపాదన ఆందోళనకు గురి చేస్తుందన్నారు. ఈ ప్రతిపాదన రాజకీయ ప్రత్యర్థులపై యుద్ధంగా ఉపయోగించే ప్రమాదం ఉందన్నారు. గవర్నర్లు తమ రాజ్యాంగ పరిమితులను మించి (అధికారాలనబడే ముసుగులో) మించి, ఆ విధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని దీనిపై సుప్రీంకోర్టు తిరిగి ప్రశ్నించడం దేశ ప్రజలలో ఆలోచన రేకెత్తించే పరిణామన్నారు. ప్రజాస్వామ్య విలువలు రాజ్యాంగ బలం కాపాడుతే దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. అవినీతిని అరికట్టడం ఎంత అవసరమో ప్రజాస్వామ్య రక్షణ అంతే ముఖ్యం అన్నారు. అవినీతి నిరోధం పేరుమీద స్వేచ్ఛ అనగదొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రశ్న తలెత్తకుండా పాలకులు సమన్వయంతో పరిపాలన సాగించాలని వెంకటేశ్వరరావు అభిప్రాయపడ్డారు.

## పరిసరాల పరిశుభ్రతకై కళా ప్రదర్శన

**మునగాల ఆగస్టు 21 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని తాడ్వాయి, కలకోవ గ్రామాల లో జిల్లా కలెక్టర్ , సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పై తెలంగాణ సాంస్కృతిక సారధి వెన్నెల నాగరాజు కళాబృందం చే కళా ప్రదర్శన నిర్వహించారు, పారిశుధ్యము సీజనల్ వ్యాధుల, మరుగుదొడ్డి నిర్వహణ ఇంకుడు గుంతల ఏర్పాటుపై కళాజాత బృందం చే పాటల ద్వారా మాటల ద్వారా అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, డాక్టర్ వైష్ణవి, డాక్టర్ వినయ్, పంచాయతీ కార్యదర్శులు రాము నాయక్, సైదులు ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను సన్మానించిన డీలర్లు

**నడిగూడెం,ఆగస్టు 21,ప్రభాతవార్త:**



స్థానిక తహసిల్దార్ సరితకు ఉత్తమ అవార్డు రావడంతో గురువారం కార్యాలయంలో మండల స్థాయి చౌక ధరల దుకాణాల డీలర్లు ఘనంగా సన్మానించారు. ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ అవార్డు ప్రకటించారన్నారు. మరిన్ని అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, డీలర్లు పాల్గొన్నారు.

## నిరుపేదలకు బియ్యం పంపిణీ



**మఠంపల్లి. ఆగస్టు 21 ప్రభాతవార్త:**
మట్టంపల్లి మండలం కృష్ణ తండా గ్రామానికి చెందిన భూక్యా రాజు నాయక్అరుణ ల కుమారుడు భూక్యా సాయిరాం జన్మదినం సందర్భంగా తండా కు చెందిన నిరుపేద వృద్దులకు,వికలాంగులకు,అనాధ పిల్లలకు ఒక్కొక్కరికి25 కిలో బియ్యం అందజేశారు అదేవిధంగాశనగల అనాధ ఆశ్రమం కోదాడ వారికి 5000/నగదు భోజనం మరియు 50 కిలో బియ్యం అందిచడం జరిగిందని వారు తెలిపారు.ఇట్టి మంచి కార్యం చేసిన భూక్యా రాజు నాయక్ దంపతులకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారుగ్రామ ప్రజలు మరియు యువకులు.ఇలా ప్రతి వారు తమ పుట్టినరోజు సందర్భంగా పేదలకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో కృష్ణ నాయక్ శ్రీను నాయక్ బాలాజీ,రవి,చీనా, తావు, లింగ, భజన్, జేతు,నాగరాజు,సిపాయి,జగ్గు, చిన్నోడు తదితరులున్నారు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.



**మఠంపల్లి. ఆగస్ట్ 21 ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్షి ృ చెంచులక్షి ృ సమేత శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ృనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైసమ్మ దేవాలయానికి ఎల్ఈడి లైట్స్ అందజేసిన కైలాబ్



**చండూరు రూరల్,21ఆగష్టు,ప్రభాతవార్త:**
మండలంలోగల నెర్మట గ్రామంలో మొక్కితే వరాలిచ్చే చల్లనితల్లి మైసమ్మతల్లి దేవాలయానికి వెళ్లే భక్తులకు మెయిన్ రోడ్డువద్ద లైట్స్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతుండగా,గ్రామానికి చెందిన బొమ్మరగోని కైలాబ్ 8వేల రూపాయలు వెచ్చించి 5ఎల్ఈడి లైట్స్ను అందించారు. గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నారపాక అంజి,కట్ట వెంకన్న,భిక్షం,శంకర్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



**మేళ్లచెరువు ఆగష్ట్ 21 ప్రభాతవార్త**
స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతి ఆరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, శివపార్వతులకు పట్టు వస్త్రాలతో, అనేక రకాల పూలమాలలతో అలంకరణ, దీపారాధనలు, జిలకర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, మంగళ హారతులు, గుడిసేవలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, నందీశ్వరునికి శ్రావణ అభిషేకములు, విశేష అర్చనలు, ఆరాధనలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కార్యనిర్వహణ అధికారి నాగెళ్ల శంభిరెడ్డి,చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,



శివధనుంజయశర్మ,చినపంగు చినబాబు,కూ న్రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పల్లెలలో పండుగలాగా పనుల జాతర నిర్వహించాలి



**మేళ్లచెరువు ఆగష్ట్ 21 ప్రభాతవార్త**
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన మండలస్థాయి సమావేశంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ 22న శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో పల్లె పండుగలాగా పనుల జాతర నిర్వహించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు ఉపాధి కల్పన, మౌలిక సదు పాయాల విస్తరణ, వివిధ అభివృద్ధి పనుల ప్రారంభం, జలసంరక్షణ, వ్యవసాయ భూములకు సౌకర్యాలు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హా మీ పథకం ద్వారా అనేక అభివృద్ధి పనులు, స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణ మంచినీటి సరఫరా, ఇందిరా మహిళ శక్తి, పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కాంపోస్ట్ గుంతలు, కోళ్ల పారాల నిర్మాణములు, భూములకు బాటలు వేయడం, జలనిధి పథకం, చెక్డ్యాంలు, ఊటకుంటల నిర్మాణములు, ప్లాస్టిక్ వేస్ట్ యూనిట్లు, సెగ్రిగేషన్ షెడ్లు, అంగన్వాడీ కేంద్రాలలో టాయ్లెట్లు, గ్రామీణ రహదారుల నిర్మాణములు, గ్రామీణ ప్రజల ఉపాధి జీవన ప్రమాణ మెరుగు దల దిశగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి పల్లెలో పండుగలాగా నిర్వహించాలని, ప్రభుత్వ అన్నిశాఖల అధికారులు, అన్ని శాఖల సిబ్బంది ప్రత్యే క శ్రద్ధ చూపాలని, మాజీ ప్రజా ప్రతినిధులను, పల్లె ప్రజలను అందరినీ ఆహ్వానిస్తూ పనుల జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావే శంలో ఎంపివో కుడుముల జగదీష్కుమార్,ఏపివో కన్నెకంటి శైలజ,మహ్మద్ అబ్దుల్ ఫరీద్,ఆకాశపు పవన్కుమార్,షేక్ మోసిన్,గురవారెడ్డి,నాగేంద్రబాబు,ఉపేందర్,రషీద్,రామకృష్ణ,సునిత,వెంకటేశ్వర్లు,శ్యాంకుమార్,దీప్తి,రాజశేఖరరెడ్డితోపాటు అన్ని శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై పోరుబాట




**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 21 ప్రభాతవార్త**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరుబాటకు సిఐటియు యూనియన్ ముందుంటుందని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన సిఐటియు నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ చట్టాలతో కార్మికులను వేధిస్తుంటే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం జివో.నెం. 282తో 8 గంటల పని విధానాన్ని 10 గం.లకు పెంచి అన్యాయం చేస్తుందన్నారు. అంగన్వాడీ టీచర్లను కేంద్ర ప్రభుత్వం అనేక సంస్కరణల పేరుతో పనిభారం మోపడం మానుకోవాలన్నా రు. గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రతినెల వేతనాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 29న జరిగే కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలన్నారు. ఈ సమా వేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి వెంకటనారాయణ,ఉపాధ్యక్షుడు శీలం శ్రీను,సహాయ కార్యదర్శి ఎలక సోమయ్యగౌడ్,నాయకులు సంపంగి రాధాకృష్ణ,వట్టెపు సైదులు,దుర్గారావు,చింతకాయల మల్లయ్య,తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాతలకు సర్టిఫికెట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ద్వారా అందజేత



**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 21 ప్రభాతవార్త**
భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన 45మంది దాతలకు రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా ప్రశంసాపత్రాలు, బ్లడ్‌గ్రూప్ రిపోర్టులు గురువారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రక్తదానం ద్వారా ఎంతో మందికి ప్రాణదానం చేసి ప్రాణదాతలు కావచ్చని తెలిపారు. పుట్టినరోజున అభిమానులు, కార్యకర్తలు రక్తదానం చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారిని, ప్రోత్సహించిన నాయకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు,ఉపాధ్యక్షులు కోలపూడి యోహాన్,,కోడి ఉపేందర్ యాదవ్, వేముల నాగరాజు తదితరు లు పాల్గొన్నారు.

## టి.బి పేషెంట్లకు జువారీ సిమెంట్ వారు పోషకాహారముల కిట్ల పంపిణీ

**మేళ్లచెరువు ఆగష్ట్ 21 ప్రభాతవార్త**



స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గురువారం 30 మంది టి.బి పేషెంట్లకు జువారీ సిమెంట్స్ కంపెనీ వారు 6 నెలలకు సరిపడా పోషక ఆహారముల కిట్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్‌నాయక్,డాక్టర్ సీతామహాలక్ష్మి,పద్మసింగ్ పాటిల్, యుగేంద్ర విళ్లే, రాజకుంవరార్, బందెల రాములు,రాజేష్,రాంబాబుతోపాటు పరిశ్రమ అధికారులు,వైద్య సిబ్బంది,అన్ని గ్రామాల టి.బి పేషెంట్లు పాల్గొన్నారు.

# కుటుంబ సంక్షేమ నిధి ఉపాధ్యాయులపాలిట వరం

**చింతపల్లి,21ఆగష్టు,(ప్రభాతవార్త):** టిఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమనిధి ఉపాధ్యాయులపాలిట వరంలాంటిదని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎ.వెంకట్ అన్నారు.అన్నారు.ఇటీవల అకాల మరణంచెందిన చింతపల్లి మండలంలోని మల్లారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరందాసు యాదగిరి సంస్మరణ సభ హైద్రాబాద్ మన్నెగూడలోని వారి స్వగృహంలో టిఎస్‌యుటిఎఫ్ చింతపల్లి మండల అధ్యక్షుడు సిలువేరు నారాయణ అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి ఎ.వెంకట్ పాల్గొని మాట్లాడుతూ కుటుంబ సంక్షేమనిధి అనేది ఒక్కరికోసం అందరం-అందరి కోసం ప్రతి ఒక్కరం అనే నినాదంతో టిఎస్‌యుటిఎఫ్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయుల కుటుంబాల సంక్షేమంకోసం 2023మే 2వతేదీన ప్రారంభించబడిందని తెలిపారు.జులై1 నుండి అమలులోకి వచ్చిన ఈ పథకంద్వారా ఇప్పటివరకు మధ్యంతరంగా మరణించిన 44మంది ఉపాధ్యాయ



కుటుంబాలకు 6లక్షల చొప్పున 2కోట్ల 64లక్షల రూపాయలను పంపిణీ చేయడజరిగిందని తెలిపారు.కుటుంబ సంక్షేమ నిధి ఉపాధ్యాయుల పాలిట వరంలాంటిదని అన్నారు. ఈ సందర్భంగా తిరందాసు యాదగిరి విద్యారంగానికి, సంఘానికి చేసిన సేవలను కొనియాడారు.ఆయన కుటుంబ సభ్యులకు 6లక్షల రూపాయల కుటుంబ సహాయనిధి చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, కుటుంబ సంక్షేమనిధి చైర్మన్ ఎం.రాజశేఖర్‌రెడ్డి,టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం,ఎఫ్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎర్ల సైదులు,రాష్ట్ర సాంస్కృతిక కమిటీ కన్వీనర్ నల్ల నర్సింహ,ఎఫ్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కన్వీనర్ గేర నరసింహ,జిల్లా సహాయ కార్యదర్శులు కాశిరెడ్డి కృష్ణారెడ్డి, కోట్ల యాదగిరి,నలవరాజు వెంకన్న,జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ గిరి యాదయ్య,నాంపల్లి మండల అధ్యక్షుడు జింకల సత్యనారాయణ, మర్రిగూడ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు,ఎఫ్‌డబ్ల్యుఎఫ్ జిల్లాకమిటీ సభ్యులు గనిమల్ల శ్రీరాములు,గోన దేవకుమార్,చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు,మర్రిగూడ మండల ప్రధాన కార్యదర్శి పున్న కృష్ణయ్య,సీనియర్ కార్యకర్తలు వై.శ్రీరాములు,ఈ.హనుమంతు,చిన వెంటేశ్వర్లు,వరంగి క్రాంతి,సికిందర్, బి.కృష్ణయ్య, బి.గోవర్ధన్,పి.మురళి, యాదయ్య రిటైర్డ్ ఉపాధ్యాయులు తిరుపతయ్య, భిక్షమయ్య,తిరందాసు యాదగిరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తా...

## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి...

**గట్టుప్పల్,21ఆగష్టు,(ప్రభాతవార్త):** మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో తాను రాజీ పడే ప్రసక్తి లేదని,ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తానని మునుగోడు నియోజకవర్గ శాసన సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.గురువారం గట్టుపల్ మండల కేంద్రంలో సరస్వతి శిశుమందిర్ నూతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.సరస్వతి శిశుమందిర్‌ను కార్పొరేట్ స్థాయిలో కట్టించిన ఇడెం శ్రీనివాస్‌ను ఆయన



ప్రత్యేకంగా అభినందించారు.ప్రతి ఒక్కరూ సమాజ సేవ చేయాలనే తపన కలిగి ఉండాలని,అప్పుడే సమాజంలో పేదరికం అనేది ఉండదన్నారు.ఆర్థికంగా బలంగా ఉండి సమాజానికి సేవ చేసేశక్తిఉండి కూడా సేవ చేయకపోవడం నా దృష్టిలో నేరమన్నారు.పేదల పక్షాన ప్రతిఒక్కరూ పని చేయాలన్నారు.బడి అంటే గుడిలాంటిదని,మొదటివిడతగా ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్‌స్థాయిలో అభివృద్ధి చేస్తానని అన్నారు.ప్రభుత్వంద్వారా,కొందరు వ్యక్తుల సహకారం ద్వారా అభివృధిద్ధ చేసుకుందామన్నారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతూ ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,ప్రముఖులు,తదితరులు పాల్గొన్నారు.

# తండ్రిని పట్టించుకోని కుమారులపై చర్యలు తీసుకోవాలి: బలం బీరప్ప ఆవేధన

**గట్టుప్పల్,21ఆగష్టు,(ప్రభాతవార్త):** నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలం నామాపురం గ్రామానికి చెందిన బలం బీరప్ప తన ముగ్గురు కుమారులు తండ్రిని పట్టించుకోకుండా ఆస్తులను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని వృద్ధాప్యంలో తనను రోడ్డుపాలు చేశారని ఆవేధన వ్యక్తం చేశారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనకు 9ఎకరాల 17గుంటల భూమి,2ప్లాట్లు,సొంత స్థలం ఉన్నాయని,పెద్ద కుమారుడు,చిన్నకుమారుడు హైద్రాబాద్‌లో జీవనం సాగిస్తుండగా,రెండవ కుమారుడు చాకచక్యంగా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని తనను పట్టించుకోవడంలేదని వాపోయారు.అంతేకాకుండా ఇంటిని తన అనుమతిలేకుండా అక్రమంగా కూలగొట్టి గ్రామ



పంచాయతీ రికార్డుల్లో నమోదు చేసుకున్నారని తెలిపారు.ఈ అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసి,తన ముగ్గురు కుమారులకు సమానంగా ఆస్తిపంపిణీ జరిగేలా చూడాలని,తనకు న్యాయం చేయాలని బలం బీరప్ప అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే కలెక్టర్,జాయింట్ కలెక్టర్,ఆర్డీవో,ఎంపిడివోలకు వినతి పత్రాలు అందజేసినా,అధికారులు నేటివరకు విచారణ చేపట్టకుండా ఎంపిడివో ,సెక్రటరీ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.వృద్ధాప్యంలో తండ్రిని పట్టించుకోని కుమారులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

**ఎంపిడివో వివరణ:**

గట్టుప్పల్ ఎంపిడివో మాధవరెడ్డిని ఈ విషయంపై వివరణ కోరగా,బాలం బీరప్ప పేరుమీద ఎలాంటి పత్రాలు లేవు కనుక దాన్ని అధికారికంగా విచారణకు మావద్ద ఏ అధికారం లేదని తెలిపారు.బీరప్ప రెండవ కుమారుడికి డైరెక్టుగా రిజిస్ట్రేషన్ అయినందున ,బాలం బీరప్పవద్ద ఎలాంటి పత్రాలు లేనందున చర్యలు తీసుకునేందుకు ఎలాంటి అర్హత లేదని అన్నారు.ఏమైనా అవకతవకలు ఉంటే కోర్టుద్వారా పరిష్కరించుకోవాలని చెప్పానని ఎంపిడివో వివరణ ఇచ్చారు.

# ఉడతలపల్లిలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

**చండూరు రూరల్,21ఆగష్టు,(ప్రభాతవార్త):** చండూరు మండలంలోగల ఉడతలపల్లి గ్రామంలో గురువారం ఘనంగా ముత్యాలమ్మతల్లి బోనాల పండుగను నిర్వహించారు.గ్రామంలోగల ముత్యాలమ్మతల్లికి బోనాలతో నైవేద్యం సమర్పించారు.కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని డప్పు చప్పుళ్లతో కొబ్బరికాయలు,పూలు పండ్లు అమ్మవారికి సమర్పించారు.తమ కుటుంబాలను చల్లగా చూడాలని,గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో



మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ఒంకారం,గ్రామ ప్రజలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



**చండూరు,21ఆగష్టు,(ప్రభాతవార్త):** చండూరు మున్సిపల్‌లో ముత్యాలమ్మతల్లి బోనాలను గురువారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు.డప్పు చప్పుళ్లతో మహిళలు బోనం



ఎత్తుకొని ఆటపాటలమధ్య తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున వెళ్లి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తోటి సుజాత వెంకన్నయాదవ్,కారింగు రామ్మూర్తి,కల్లెట్ల మారయ్య,భూతరాజు దేవయ్య,నాగిళ్ల శంకర్,భూతరాజు దశరథ,ఐతరాజు మల్లేష్,బోయపల్లి రోశయ్య,కారింగు రవి,బొమ్మరగొని వెంకటేశం,గ్రామ పెద్దలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గౌరికుంట తండాలో ఘనంగా తీజ్ వేడుకలు



**కొండమల్లేపల్లి,21ఆగష్టు,(ప్రభాతవార్త):** గౌరికుంటతండాలో తీజ్ వేడుకలను గిరిజనులు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ వేడకలలో గిరిజన మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి మొలకల బుట్టలు నెత్తినపెట్టుకుని తీజ్ వేడుకలలో పాల్గొన్నారు.ఈ వేడకలకు వివిధ ప్రాంతాల నుంచి వారి బంధువులు



భారీగా తరలిరావడంతో తండా జనసంద్రమైంది ఉదయంనుంచి రాత్రివరకు తీజ్ వేడుకలు కొనసాగాయి.చిన్నారుల మొదలు వృద్ధులవరకు గిరిజనులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.గిరిజన యువతులు తమ ఆచారం ప్రకారం మాజీ ప్రజా ప్రతినిధులకు మొలకలను అందజేసి తీజ్ శుభాకాంక్షలు తెలియజేశారు.తీజ్ వేడుకల్లో యువతీ యువకులు డ్యాన్సులు చేశారు.సాంప్రదాయ వేషధారణతో చిన్నారులు, యువతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.9రోజులపాటు పూజలు చేసి ఉంచిన మొలకల బుట్టలను ఆలయంలో ఉంచారు.అనంతరం పెళ్లికాని యువతులు,చిన్నారులు పట్టు వస్త్రాలు ధరించి బుట్టలను నెత్తినపెట్టుకొని తండాలో ఊరేగింపు నిర్వహించారు.తమను చల్లగా చూడాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని గిరిజనులు పూజలు చేశారు.మొలకలుఉన్న బుట్టలను ఎత్తుకొని భారీర్యాలీ నిర్వహించారు.తొమ్మిదిరోజులపాటు ఉపవాసాలు ఉంటూ ప్రతి రోజు ఉదయం,సాయంత్రంవేళల్లో ఈ గోదుమలు అలికిన బుట్టలో నీళ్ల పోస్తూ,వాటిని పూజించారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా ర్యాలీలో బ్యాండు వాయిద్యాలు,డిజెలను ఏర్పాటు చేశారు.అనంతరం మొలకల బుట్టలను సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వడ్త్య రమేష్‌నాయక్,కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి రాజునాయక్,మాజీ సర్పంచ్ రామావత్ రాజేశ్వరి దీప్లాల్,రామావత్ కృష్ణనాయక్,రామావత్ రమేష్‌నాయక్,ఇస్లావత్ అభిషేక్‌నాయక్,రామావత్ గిరి నాయక్,రామావత్ జోహర్లాల్,రమావత్ శివనాయక్,రమేష్,బోడ అశోక్,రామవత్ కృష్ణ నాయక్,తండా యువతీ యువకులు,తండా ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా వాడండి.. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందండి

- పోషకాలు ఎక్కువ.. పర్యావరణానికి మేలు
- రసాయన ఎరువులతో నష్టాలే ఎక్కువ
- నానో యూరియాలో 80,90శాతం పోషకాలు
- రసాయన యూరియాలో 30,40 శాతమే

**చిట్యాల రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త : ప్రత్తి, వరి వంటి ప్రధాన పంటలు సాగు చేస్తున్న రైతులు ఇకపై సాంప్రదాయ యూరియా బస్తాలకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా ను వినియోగించాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే కాంప్లెక్స్ ఎరువులు, ఒకదఫా యూరియా వాడిన రైతులు, రెండవ దఫాగా తప్పనిసరిగా నానో యూరియా విని యోగించాలని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నానో యూరియాపై ప్రత్యేక కథనం.**

## నానో యూరియా ప్రయోజనాలు

నానో యూరియా ద్రవ రూపంలో ఉండటంతో ఆకుల ద్వారా మొక్కలకు త్వరగా అందడంతో పాటు పోషకాలు సమర్థంగా అందిస్తుంది. అధిక దిగుబడికి దారి తీస్తుంది. పంటల్లో పోషక లోపాలను సరి చేస్తుంది. మెరుగైన ఆహార నాణ్యతకు దోహదం చేస్తుంది. రసాయన ఎరువుల వినియోగ అవసరాన్ని తగ్గిస్తుంది. తక్కువ కార్బన్ విడుదలతో పర్యావరణ హితంగా ఉండి నేల, నీరు, గాలి కాలుష్యం తగ్గుతుంది. పంట పోషకాల సామర్థ్యాన్ని పెంచి, మొక్కల ఎదుగుదలకు దోహద పడుతుంది. మట్టిపై రసాయన భారాన్ని తగ్గించి, వృధా కాకుండా ఉంటుంది. నానో ఎరువులు నిల్వ చేసుకోవడం, రవాణా చేయడం చాలా సులభం. నీరు, మట్టిలో కలుషితాన్ని తగ్గించి, పంట దిగుబడుల్లో మెరుగుదల కల్పిస్తుంది. 500మి.లీ బాటిల్ 45 కేజీల యూరియా బస్తా నత్రజనిని అందిస్తుంది. సాధారణ యూరియా సబ్సిడీ పోనూ బస్తా రూ. 266.50 కాగా, 500మి.లీ నానో యూరియా రూ. 225 లకే లభిస్తుంది. దీంతో వ్యయం తగ్గుతుంది.నానో యూరియా లో 8090 శాతం పంటకు వినియోగింప బడుతుంది... కానీ ఘన రూపంలో ఉన్న యూరియాలో 30 నుండి 40శాతం మాత్రమే పంటకు వినియోగింపబడి, మిగతాది వృధా అవుతుంది

## రసాయన యూరియాతో నష్టాలు

సంప్రదాయ యూరియా వల్ల కొన్ని ప్రతి కూలతలు ఉన్నాయి. పోషకాల సమ తుల్యతకు, నీటి కాలుష్యానికి దారి తీస్తుంది. యూరియా నత్రజని వాయువుగా మారి వాతావరణంలోకి విడుదలై పర్యావరణానికి హాని చేస్తుంది. రసాయన యూరియా అధిక వాడకం వల్ల పొటాష్, పాస్ఫరస్ లభ్యతను తగ్గిస్తుంది. చిన్న మొక్కల ఎదుగుదలకు హాని చేస్తుంది. నత్రజనిని వేగంగా విడుదల చేసే సంప్రదాయ యూరియా కంటే.. నానో యూరియా మంచిది.

## నానో వినియోగ విధానం ఇలా...

ఒక లీటర్ నీటికి 2-4 మిల్లీ లీటర్ల నానో యూరియా కలిపి పంట పెరుగుదల దశలో రెండు సార్లు పిచికారీ చేయాలి. బ్యాటరీ/పవర్ స్ప్రేయర్ తో ప్రతి లీటర్ నీటికి 2-4 మిల్లీ లీటర్లు నానో యూరియా కలపాలి. డ్రోన్ స్ప్రే కోసం 10-20 లీటర్ల సామర్థం ఉన్న ట్యాంకులో 500మి.లీ నానో యూరియా కలపాలి. వరి పంటలో పిలకలు వేసే దశలో ఒకసారి, పూతకు ముందు మరొకసారి పిచికారీ చేయాలి.

## రైతులు ఇలా చేయాలి...

నానో యూరియాను బయో స్టిములెంట్స్, నీటిలో కరిగే ఎరువులు, పురుగుమందులుతో కలిపి స్ప్రే చేయవచ్చు. కానీ ముందుగా జార్ టెస్ట్ తప్పనిసరిగా చేయాలి. ద్రావణం గడ్డలు కట్టినా, వేరుపడ్డా ఆ మిశ్రమాన్ని వాడరాదు.

### నానో యూరియాను వాడటం మంచిది

**పగిడిమర్రి గిరిబాబు, మండల వ్యవసాయ అధికారి, చిట్యాల**



సారవంతమైన నేలను కాపాడుకోడానికి నానో ఎరువుల వాడకం మంచిది. నానోలో పోషక విలువ సామర్థం ఎక్కువ. నేలకు, పంటకు మేలు చేస్తాయి. పర్యావరణాన్ని కాపాడేందుకు నానో దోహదపడుతుంది. నానో యూరియా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం ఇచ్చే కొత్త తరహా ద్రవ ఎరువు. రైతులు సమీప ఫర్టిలైజర్ డీలర్ షాపుల్లో లభిస్తున్న నానోను ఉపయోగించుకోవాలి. ఇంకా వివరాల కోసం తమ ప్రాంతంలోని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలి.

# సేవా కార్యక్రమాలే లయన్స్ క్లబ్ లక్ష్యం

**మాజీ మండల విద్యాధికారి బీరం మోహన్ రెడ్డి**

**కట్టంగూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త,** సేవా కార్యక్రమాలే లయన్స్ క్లబ్ లక్ష్యమని మాజీ మండల విద్యాధికారి, లయన్స్ క్లబ్ డైమండ్ నల్గొండ మెంబర్ బీరం మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం లయన్స్ క్లబ్ డైమండ్ నల్గొండ ఆధ్వర్యంలో మండలంలోని చెరువు అన్నారం ప్రాథమిక పాఠశాలలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి, పాఠశాలకు అవసరమైన ఫ్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మండల విద్యాధికారి తన సొంత ఖర్చులతో ఫ్యాన్లను సమకూర్చారు. అదేవిధంగా యువ వికాసం కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరువు అన్నారంలో విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య,



మాజీ మండల విద్యాధికారి బీరం మోహన్ రెడ్డి, లయన్స్ క్లబ్ డైమండ్ ప్రధాన కార్యదర్శి జానకి రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,అశోక్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందాల రమ, గణపురం భీమయ్య, ఉపాధ్యాయులు సట్టు గోపి, పోశం సైదులు, రవి, శేఖర్, వెంకటరమణ పాల్గొన్నారు.

# వైభవంగా ముత్యాలమ్మ బోనాల పండుగ



**చిట్యాల రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని చిట్యాల మండలం ఎలికట్టె గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను గురువారం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. గ్రామ మహిళలు అందంగా అలంకరించిన బోనం కుండలను సంప్రదాయ వస్త్ర ధారణతో నెత్తిన ఎత్తుకుని పూనకాలు ఊగుతూ, ప్రధాన వీధుల గుండా డప్పు చప్పులతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఆడపడుచులు ప్రదక్షిణలు చేసి, కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి పూజలు చేసి, బోనం, నైవేద్యం సమర్పించారు. పలువురు వడి బియ్యం పోసి, చీరె-సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల తో నిండి పోయింది. గ్రామ పెద్దలు, మహిళలు,పాల్గొన్నారు.

# విద్యార్థులకు నగదు బహుమతుల పంపిణీ

**కట్టంగూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త,** శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో కట్టంగూరు మండలంలోని ఈదులూరులోని జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో గత మూడు మాసాల క్రితం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. అదే క్రమంలో ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థినీ, విద్యార్థులకు మొదటి మూడు ర్యాంకులు సాధించినట్లయితే తమ సంస్థ ద్వారా రూ.10వేల నగదును అందజేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలో మండల మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని ఆకవరం సరస్వతి, స్కూల్ సెకండ్, థర్డ్ చొక్కల్ల వాగ్దేవి, అంతటి శివానిలకు శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ అధ్యక్షుడు బ్రాహ్మణ సేవాసమితి జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ యువజన సంఘాల సమైక్య రాష్ట్ర కార్యదర్శి సిరిప్రగడ శ్రీనివాస శర్మ, శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ముఖ్య సలహాదారులు తెలంగాణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ చేతుల మీదగా పదివేలు అందజేశారు. ఈకార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు బి నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు బాల రాజు, వెంకటేశ్వర్లు, భూలక్ష్మి, జగదీష్, రాజేందర్, వెంకులు, రమేష్, హరిచంద్ర రెడ్డి, మాణిక్యం, చంద్రమోళి, సుమీర్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 21**



నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని శివాలయంలో ప్రతినెల మాస శివరాత్రి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శివాలయ చైర్మన్ ఉప్పల రమేష్, తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ, రోజున మాస కళ్యాణం 9 గంటలకు, అభిషేకం 10 గంటలకు రుద్రహోమం, 11 గంటలు పార్వతీ పరమేశ్వరుని లోక కళ్యాణం, ఆలయ పూజారి జిగురు లక్ష్మీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, భక్తులు పెద్ద మొత్తంలో వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు, ఈరోజు కళ్యాణం నిర్వహిస్తున్న పూజా దంపతులు, మహేందర్ రెడ్డి, బ్రహ్మచారి, రామగిరి వెంకటేశ్వర్లు, వెంకటాచారి తుమ్మల గోటి దంపతులు పరమేశ్వరుడికి లోక కళ్యాణం జరిపించారు, శివాలయ ధర్మకర్తలు వారు అనంతరం భోజన కార్యక్రమాలు నిర్వహించారు, భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు, ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కందాల ప్రవీణారెడ్డి, చంద్రశేఖర్ నేత, బొప్పనీ యాదగిరి, మంచుకొండ సోమయ్య చైర్మన్ ఉప్పల రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బోనమెత్తిన చిట్యాల, ఘనంగా బోనాల పండుగ

**చిట్యాల, ఆగస్టు 21, ప్రభాతవార్త**



శ్రావణ మాసం బోనాల పండుగ ఉత్సవాలను చిట్యాల మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండి బోనాల పండుగ వాతావరణం పట్టణంలో నెలకొన్నది. మహిళలు వాడ వాడలా బోనమెత్తి అమ్మవార్లకు సమర్పించారు. డప్పు చప్పులతో యువకుల కేరింతలతో బోనాల పండుగను ఘనంగా నిర్వహించు కున్నారు.

# పోలీస్ బందోబస్తు మధ్య యూరియా పంపిణీ

**కట్టంగూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త,** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో గురువారం యూరియాను పోలీస్ బందోబస్తు మధ్య పంపిణీ చేశారు. యూరియా కొరత నేపథ్యంలో తక్కువగా సరఫరా వస్తుండటంతో స్థానిక సింగిల్ విండో కార్యాలయం నుండి యూరియా పంపిణీలో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్ (జిఎం ఇండస్ట్రీస్) సతీష్, స్థానిక ఎస్సై రవీందర్, మండల వ్యవసాయాధికారి వై.గిరి ప్రసాద్, పిఏసిఎస్ కార్యదర్శి బండ మల్లారెడ్డి, పిఏసిఎస్ సిబ్బంది, వ్యవసాయశాఖ సిబ్బంది, కలిసి నిర్ణయిత మోతాదులో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియాను అందజేశారు.






# స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించి విదేశీ వస్తువులను త్యజించాలి

*నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 21 :*

స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని విదేశీ వస్తువులను త్యజించాలని నినదిస్తూ స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రామగిరి నుండి గడియారం సెంటర్ వరకు సుమారు 600 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొని అమెరికా, చైనా, టర్కీ మొదలైన విదేశీ వస్తువులను వాడకూడదని, వీలైనంత ఎక్కువగా మన దేశ ఉత్పత్తులనే వాడి, దేశ జీడీపీని పెంచి, ఇక్కడి పరిశ్రమలకు దన్నుగా నిలవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జిల్లా కన్వీనర్ వినోద్ హిందుస్తానీ మాట్లాడుతూభారత్ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. అమెజాన్, వాల్‌మార్ట్ (ఫ్లిప్‌కార్ట్) వంటి పాశ్చాత్య ఈకామర్స్ దిగ్గజాలు 21వ శతాబ్దపు ఈస్ట్ ఇండియా కంపెనీలుగా మారాయనీ, ఇవి చిన్న వ్యాపారులను కిందికి నెడుతూ, విధానాలను తమకు అనుకూలంగా మలుచు




కుంటున్నాయనీ వీటి నుండి మన ఉత్పత్తులను కాపాడాలని కోరారు. ప్రతి భారతీయుడు 'స్వదేశీ సురక్షా ఔర్ స్వావలంబన్ అభియాన్' లో భాగమై, స్వదేశీ ఆచరణతో భారతాన్ని మళ్లీ మహోన్నత దేశంగా తీర్చిదిద్దే కర్తవ్యాన్ని స్వీకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పొట్టిపాక నాగరాజు, ఆవుల సంపత్, అమల, లక్ష్మీ, శ్రీదేవి, మోనేశ్వర్ చారి, మణికుమార్,హరీష్, బన్నీ, జయంత్,రుత్విక్, లక్ష్మీనివాస్, శ్రీకాంత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డైట్, బీఈడీ కళాశాలలో రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి

**డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్**



**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 21 :** ప్రభుత్వ డైట్, బిఈడి కళాశాలలో రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయాలనీ డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్గొండ ప్రభుత్వ డైట్, ప్రభుత్వ బిఈడి కళాశాలలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బావి భారత పౌరులను తయారు చేసే ఉపాధ్యాయుల క్లాసుల నిర్వహణకు రెగ్యులర్ టీచర్స్ లేకపోవడం వల్ల విద్యా వ్యవస్థ కుంటుపడుతుందన్నారు. సరైన టీచర్ ట్రైనింగ్ లేకపోతే భవిష్యత్తు పిల్లలకు సరియైన పాఠాలు అందించలేరన్నారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా డైట్, బీఈడీ కళాశాలలో రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలన్నారు. ప్రభుత్వ డైట్ కళాశాలలో 35, అంత బిఈడి కళాశాలలో 34 ఖాళీ పోస్టులు ఉన్నాయనీ, రాష్ట్రంలో ఉన్న మూడు ప్రభుత్వ బీఈడీ కళాశాలలో ఇదే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే వెంటనే పూర్తిస్థాయి రెగ్యులర్ పోస్టులతో భర్తీ చేయాలన్నారు. లేనియెడల డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలాది కార్తీక్, గుండాల నరేష్ పట్టణ నాయకులు హనుమంతు, రాము, గణేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# డ్యూడెనల్ పర్ఫొరేషన్ రోగికి యశోద అరుదైన శస్త్ర చికిత్స

*నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 21:*

అత్యాధునిక గ్యాస్ట్రో ఎంటిరాలజీ సర్జరీ ద్వారా డ్యూడెనల్ పర్ఫొరేషన్ రోగి ప్రాణాలను మలక్ పేట, యశోదా ఆసుపత్రి వైద్య బృందం కాపాడిందని సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజీ వైద్య నిపుణులు డా. వెంకటేష్ శ్రీపతి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని మనోరమ హోటల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నల్లగొండ పట్టణానికి చెందిన చెందిన బుర్రా రంజిత్ అనే రోగి మూడు రోజులుగా కడుపు ఉబ్బరం, జ్వరం, విరేచనాలతో బాధపడుతూ, ఇతర స్థానిక ఆసుపత్రుల్లో ఆక్యూట్ గ్యాస్ట్రోఎంటరైటిస్, ఫైలోనెఫ్రైటిస్, పారాలిటిక్ ఐలియస్ అను మానాలతో చికిత్స పొందాడని పేర్కొన్నారు. శ్వాసలో ఇబ్బంది పెరగడంతో, అతన్ని హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రిఫర్ చేశారని తెలిపారు.డ్యూడెనల్ పర్ఫొరేషన్ డ్యూడెనమ్ గోడలో కడుపు తరువాత ఉండే చిన్న ప్రేగు మొదటి భాగంలో రంధ్రం ఏర్పడినప్పుడు సంభవిస్తుంది. దీని వల్ల ప్రేగులోని పదార్థం కడుపు లోపలి భాగంలోకి లీకై తీవ్రమైన ఇన్ఫెక్షన్ (పెరిటోనిటిస్) వస్తుందన్నారు. చాలా సందర్భాల్లో




డ్యూడెనల్ పర్ఫొరేషన్ ఆకస్మికంగా తీవ్రమైన కడుపు నొప్పితో వస్తుందని ఎక్స్ రే లేదా సీటీ స్కాన్‌లో కడుపులో గ్యాస్ కనిపించడం ద్వారా సులభంగా గుర్తించామన్నారు.అద్భుతమైన వైద్య పరిజ్ఞానం, శస్త్రచికిత్సా నైపుణ్యంతో, హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య బృందం ఒక అరుదైన దాగి ఉన్న డ్యూడెనల్ పర్ఫొరేషన్ కేసును విజయవంతంగా గుర్తించి, 22 సంవత్సరాల యువ రోగి ప్రాణాలను కాపాడమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర, వాసు కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం పై ఎంజియూ అధ్యాపకులకు శిక్షణ

**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 21:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అధ్యాపకుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇన్ఫ్లిబ్ నెట్ సంస్థ లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం పై అధ్యాపకులకు శిక్షణ అందించారు. ఇన్ఫ్లిబ్ నెట్ సంస్థ ప్రతినిధి అర్షద్ ఖాన్ సారథ్యంలో మూక్స్ ఆన్లైన్ కోర్సుల ను రూపొం దించుట, ముఖ్యమైన విద్యా సంబంధిత విషయాలను విద్యార్థులకు సదా అందుబాటులో ఉంచే విధానాలు, పరిశోధనలు మరియు వాటి ప్రచురణలు వంటి అంశాలపై ఆన్లైన్ ద్వారా ప్రసంగించారు. ఇన్ఫ్లిబ్ నెట్లో విశ్వవ్యాప్తంగా జరిగే అధునాతన పరిశోధనల అందుబాటులోకి రావడం ద్వారా అధ్యాపకులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ విద్యార్థు లకు బోధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఐక్యుఏ సి డైరెక్టర్ డా మిర్యాల రమేష్, డా శ్వేత, డా శ్రీలక్ష్మి, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, డా.మచ్చేందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతీయస్థాయిలో రాణించాలి

**రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి**



**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 21 :** ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతీయ స్థాయిలో రాణించాలని ఎం జి యు ఖ్యాతినీ చాటాలని రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి సూచించారు. నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో వెస్ట్ జోన్ ప్రి రిపబ్లిక్ పరేడ్ 2025 కోసం ఎంజియూ పరిధిలోని ఉమ్మడి జిల్లాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపికను గురువారం యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎస్ఎస్ రీజినల్ యూత్ ఆఫీసర్ సైదా నాయక్ పాల్గొని వాలంటీర్లకు రన్నింగ్ పరేడ్ పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన వాలంటీర్ల జాబితాను త్వరలో ప్రకటిస్తామన్నారు ఎంపికైన వాలంటీర్లు గుజరాత్ లో జరిగే పి ఆర్ డి కి పంపిస్తామని వాలంటీర్లు కళాశాల బోనఫైడ్ సర్టిఫికెట్ ఐడి కార్డు స్పెషల్ క్యాంపు సర్టిఫికెట్ వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఎంజియూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పసుపుల మద్దిలేటి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టేట్ ఎన్ఎస్ఎస్ అధికారి నరసింహ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వీరస్వామి, సుధాకర్, ఆనంద్, శ్రీనివాస్, కాంతయ్య, దయానంద్ శ్యామల, మేనేశ్వరి, పావని, శృతి మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

**ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలి**

**గుడిపల్లి ఎస్సై డి. నరసింహులు**




**పెద్ద అడిశర్లపల్లి 21 ఆగస్టు ప్రభాతవార్త:** వినాయక చవితి సందర్భంగా ఉమ్మడి పిఏపల్లి మండలంలోని 31 గ్రామపంచాయతీ లోని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని గుడిపల్లి ఎస్ఐ డి. నరసింహులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు పెట్టేవారు పోలీస్ స్టేషన్‌లో ఖచ్చితంగా పర్మిషన్ తీసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలు పెట్టకూడదని సూచించారు. రాత్రి వేళల్లో గుంపులుగా ఉండి ప్రజలను ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు. విద్యుత్ వైర్ల కింద మండపాలు, విగ్రహాలు పెట్టకూడదన్నారు. విద్యుత్, అగ్నిమాపక శాఖల అనుమతులు తీసుకోవాలని పేర్కొన్నారు.పండగను భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో 100 నెంబర్ కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 21:** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ఆర్డీవో అశోక్ రెడ్డి, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు అన్నారు.నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో గురువారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అశోక్ రెడ్డి, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు కార్యాలయ ఆవరణలో పలు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వారు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమం చేపట్టిందని వారు పేర్కొన్నారు. శాలిగౌరారం తహసిల్దార్ జమీరుద్దీన్, తెలంగాణ లెక్చరర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పెరిక మధు, సీసీ సతీష్, లక్ష్మణ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కోసం రైతుల తిప్పలు

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 21:** యూరియా కోసం రైతన్నలు సాగు పనులు మానుకొని పడి గాపులు కాసిన యూరియా దొరకటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం కొత్తపల్లి పిఏసిఎస్ గోదాం కు 20 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందన్న విషయం తెలుసుకున్న రైతులు పరిసర గ్రామాల నుంచి భారీగా తరలొచ్చారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఒక్కో పాస్ బుక్ కు మూడు బస్తాలు మాత్రమే ఇస్తున్నారని పనులు మానుకొని గంటల తరబడి క్యూ లైన్ లో ఉన్నా ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సరిపడా యూరియా సరఫరా చేయాలని ప్రస్తుతం యూరియా వెయ్యకపోతే పంట చేతికి రాదని.. రైతులు ఇక్కడికి వస్తే అధికారులు మాత్రం అరకొరగా అందిస్తూ బడా రైతులకు నేరుగా తరలిస్తున్నారని ఆరోపించారు.



# ప్రశాంత వాతావరణంలో వేడుకలను నిర్వహించుకోవాలి

భువనగిరి ,ఆగస్టు 21 ప్రభాతవార్త :



ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, మిలాద్‌ఉన్‌నబీ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన శాంతి సమావేశ కమిటీ లో డిసిపి ఆకాంక్ష యాదవ్, ఏసిపి రాహుల్ రెడ్డి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, మిలాద్‌ఉన్‌నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కలెక్టర్, డిసిపి సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. మిలాద్‌ఉన్‌నబీ, గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ట్రాన్స్ కో ,ఇరిగేషన్, ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్, మత్స్యశాఖ ఫైర్,మున్సిపాలిటీ,గ్రామపంచాయతీ అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. గణేష్ ఉత్సవాలకు కనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ల మరమ్మతులు, శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలోసహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని తో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు. గతేడాది తరహాలోనే ఈసారి కూడా వినాయక నిమజ్జనం, మిలాద్‌ఉన్‌నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నందున భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు

## వలిగొండ మండల స్థాయి పాఠశాలల టోర్నమెంట్

వలిగొండ ఆగస్టు 21 ప్రభాతవార్త

: వలిగొండ మండల కేంద్రంలో పాఠశాలల మండల స్థాయి గవర్నమెంటు మండల స్థాయి టోర్నమెంట్స్ ఈనెల 29 నుండి సెప్టెంబర్ ఒకటో తేదీ వరకు బాల బాలికల గవర్నమెంట్ నిర్వహించబడునని ఎస్. భాస్కర్ వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం గురువారం నిర్వహించి తేదీలు ఖరారు చేయడం జరిగింది . మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చునని ఎంఈఓ తెలిపారు, 14 సంవత్సరాల బాలబాలికలు 01/01/2012 తర్వాత జన్మించిన వారై ఉండాలి, 17 సంవత్సరాల బాలబాలికలు 01/01/2009 తర్వాత జన్మించిన వారై ఉండాలి తెలిపారు. 29/08/2025 కబడ్డీ 17 సంవత్సరాల బాల బాలికలు,(55 ల బరువు మించకూడదు) 14 సంవత్సరాల బాలురు ( 51) లు, బాలికలు(48 ) ల బరువు కలిగిన వారికి టోర్నమెంట్



నిర్వహించబడును.30/08/2025 రోజున 14, 17, సంవత్సరాల బాల బాలికలకు వాలీబాల్, అథ్లెటిక్స్ నిర్వహించబడును. 01/09/2025 రోజున 14, 17 సంవత్సరాల బాల బాలికలకు కో కో టోర్నమెంట్ నిర్వహించబడును విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ టోర్నమెంట్ ను విజయవంతం చేయగలరని కోరారు ,ఈ సమావేశంలో స్థానిక ఫిజికల్ డైరెక్టర్ జి .స్వామి రాజు , జి.చండీ ప్రసాద్, ఎ. మల్లేశం, రాంప్రసాద్, మహేష్. బి, ఐలయ్య, వాల్, తదితర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 21 ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం ఆత మ్మకూరు(ఎం) మండల కేంద్రంలోని జేపీసీ ఫంక్షన్ హాల్‌లో నిర్వఎిాంచిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మండలంలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి, ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నోముల వెంకట్ రెడ్డి, గంధమల్ల జహంగీర్, ఎగిరి యాదగిరి, తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, తాజా మాజీ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, మాజీ ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు తండ శ్రీశైలం, కట్టేకోల హనుమంతు, పంజాల నర్సయ్య, గుండెగాని ఐలయ్య, నాగం లక్ష్మారెడ్డి, దేవరకొండ శ్రీను, ఎద్దు వెంకన్న, రంగ స్వామి, బొంత అంజయ్య, దొంతరబోయిన భాస్కర్, దిగోజు శ్రీను, వెలమకన్నె స్వామి, కొంగరి పరుషరాములు, బద్దుల వెంకన్న, బూడిద శేఖర్, రంగ పరుషరాములు, బొడ శ్రీను, ఎలగందుల మహేష్, చిత్తర్ల అనిల్, గుండెగాని కిరణ్, తొండల అనిల్, దిగోజు సురేంద్ర చారి, రాచమల్ల ప్రసాద్, మనోహర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29, 30న మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలు

బీబీనగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:



మండల స్థాయి పాఠశాల క్రీడలను ఈనెల 29 30వ తేదీల్లో నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు మండల విద్యాధికారి గార్లపాటి సురేష్ రెడ్డి తెలిపారు. మండల విద్యాధికారి కార్యాలయంలో గురువారం 69వ మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల నిర్వహణ సమావేశాన్ని మండల విద్యాధికారి గార్లపాటి సురేష్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. 29న అండర్ 14,17 బాలురకు 30న 14,17 బాలికలకు మండల స్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్స్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల బీబీనగర్ ప్రాంతంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఆటల పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తప్పనిసరిగా బోనాఫైడ్ సర్టిఫికెట్ తో హాజరుకావాలని తెలిపారు. అండర్ 14 లో పాల్గొనే విద్యార్థులు 01 012012 తరువాత జన్మించి ఉండాలని, అండర్ 17 లో పాల్గొనే విద్యార్థులు 01012009 తరువాత జన్మించి ఉండాలని తెలిపారు మండల 14 కబడ్డీ లో పాల్గొనే బాలురు 51 కిలోలు బాలికలు 48 కిలోల లోపు బరువు కలిగి ఉండాలని, అండర్ 17 కబడ్డీ పోటీల్లో పాల్గొనే బాల బాలికలు 55 కిలల లోపు ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు మండల స్థాయి ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ తెడ్డు మురళి(9010869094) వ్యాయామ ఉపాధ్యాయులుని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సుంకి కుమారస్వామి, తాటిపర్తి కోటేశ్వర రావు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

వలిగొండ ఆగస్ట్ 21 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేగా గురువారం మండలంలోని నాతాల గూడెం గ్రామంలో జూకంటి మనోహర లింగస్వామిల గృహాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించి, గృహప్రవేశం చేయించి దంపతులకు పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గూడు లేని ప్రతి బీదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తుందని, ఎవరు నిరాశ చెందవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దశరథ, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణపాఠి అధ్యక్షులు కంకల కిష్టయ్య, స్థానిక నాయకులు ఉలిపే మల్లేశం, ఉదయగిరి భాస్కర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సుధీర్ బాబు ఆర్థిక సహాయం

రామన్నపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన గాదె రాములు అనారోగ్య కారణాలతో గురువారం మృతి చెందగా ప్రసన్న రత్నాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ తాజా ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి ఫౌండేషన్ సభ్యులు మిర్యాల మల్లేశం ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు జాల అమర్నాథ్ రెడ్డి, గాదె శ్రీకాంత్, గాదె మల్లేష్, బాసాని రాజు గాదె నవీన్, గాదె నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 21 ప్రభాతవార్త:

మండలంలోని కూరేళ్ల గ్రామానికి చెందిన బోయిని నాగరాజు ఇటీవల రెండు రోజుల క్రితం ఆక్సిడెంట్ జరిగి ఐసీయూలో చికిత్స పొందుతున్న వారిని కూరేళ్ల తాజా మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ పరామర్శించి వారి కుటుంబానికి కెహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.10,000 వేల రూపాయల ఆర్థికసహాయాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, సెక్రటరీ గడ్డం అశోక్, బిఆరెస్ నాయకులు భాషబోయిన నరేష్ యాదవ్, బూర్గు భాషయ్య, బీజేపీ నాయకులు బూర్గు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేకుండా చూడాలి

*వేములపల్లి,ఆగస్టు 21(ప్రభాత వార్త*

మండలంలో యూరియా కొరత లేకుండా చూడాలని సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళిక లేకపోవడం వల్ల, రైతులకుసరైన సలహాలు ఇవ్వకపోవడం వల్ల ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జలాశయాలలో సమృద్ధిగా నీరు ఉండడంతో ఆయకట్టు కింద పూర్తిగా సాగులోకి వచ్చింది అన్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నాటు వేసిన పైర్లు నెలరోజులు దాటుతున్నప్పటికీ యూరియా వేయక పోవడం వల్ల వరి పైర్లు దెబ్బతింటున్నాయన్నారు. రోజుల తరబడి ప్రాథమిక సహకార సంఘాల వద్ద పడికాపులు కాయాల్సి వస్తుందన్నారు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండలంలో సాగు విస్తీర్ణం బట్టి యుద్ధ ప్రాతిపదికన మండలంలోని అన్ని సహకార సంఘాలకు, ఫర్టిలైజర్ షాపులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రైతుల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రేమిడాల బిక్షం, వల్లమల్ల ఎల్లయ్య, బ్రహ్మచారి, బొమ్మగాని సీనయ్య, పాలకూరి రాములు తదితరులు పాల్గొన్నారు.




## ఆర్థిక సాయం అందచేత

*మాడుగులపల్లి, ఆగస్టు 21(ప్రభాతవార్త*



వికలాంగుల హక్కుల పోరాట సమితి, నల్లగొండ జిల్లా కార్యదర్శి వీరబోయిన సైదులు యాదవ్,గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో,బాధపడుతూ గురువారం మృతిచెందగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ మృత దేహానికి పూల మాలవేసి, సంతాపం ప్రకటించి, కుటుంబ సభ్యులకు పదివేల నగదునుఆర్థికసాయం అందచేశారు. అయనవెంట బీజేపీ మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి, తదితరులున్నారు.

## యూరియా కొరకు బారులు తీరిన రైతులు

*త్రిపురారం. ప్రభాతవార్త.*

ప్రస్తుత వానకాలం సీజన్ లో రైతులకు అవసరమైన యూరియా సరఫరా లేక రైతులు యూరియా కొరకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల వద్ద పడికాపులు కాస్తున్నారు. ప్రస్తుత సీజన్ కు అవసరమైన యూరియా సరఫరా లో డిమాండ్ కనుగు నంగా సప్లై లేనందున రైతులు తమ వ్యవసాయ అవసరాల కోసం వినియోగించే యూరియా కొరకు ఉదయం 6 గంటలకే ఆయా కార్యాలయం వద్ద బారులు తీరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి ఇప్పటివరకు కేవలం 220 క్వింటాళ్ల యూరియా సరఫరా కాగా రైతుల యూరియా కొరకు అహోరాత్రులు ఎదురుచూస్తూ క్యూ లైన్ లో నిలబడితే కేవలం మనిషికి రెండు నుండి మూడు బస్తాలు చొప్పున అందించి చేతులు దు లుపుకుంటున్నారు. యూరియా కోసం రైతులు తమ వ్యవసాయ పనులతో సహా అన్ని పనులన్నీ మానుకొని కేవలం యూరియా కొరకు ఈ సహకార సంఘ పరిధిలోని 22 గ్రామపంచాయతీలకు చెందిన



మారుమూల రైతులు యూరియా బస్తాల కోసం ఎదురుచూస్తున్నారు. యూరియా రిటైల్ షాపుల్లో 300 నుండి 350 రూపాయలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. యూరియా నిలువలు పై అధికారులు నిఘా కొ రవడంతో బ్లాక్ మార్కెట్ కు తరలించే అవకాశం ఉందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. దీనిపై సంబంధిత సీఈఓ కొరివి నర్సయ్య వివరణ అడగగా ప్రస్తుత వ్యవసాయ అవసరాలకు సరిపడా యూరియా దిగుమతి లేదని ఉన్న దాంట్లోనే అందరికీ సర్దుబాటు చేస్తున్నామన్నారు.

## సంఘం బలోపేతానికి కృషి చేస్తా

*మిర్యాలగూడ, ఆగస్టు 21 (ప్రభాతవార్త*

మిర్యాలగూడ రియల్ ఎస్టేట్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పూర్తిస్థాయి నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. ఈనెల 16వ తారీఖున నూతన కమిటీ అధ్యక్షుడిగా ఆకుమర్తి వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకోగా, మిగిలిన కమిటీని గురువారం ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా ఎండి సాజిద్, ఉపాధ్యక్షులుగా చిలుముల నరసింహ, షరీఫ్, ధైద పద్మారెడ్డి, నాగు నాయక్, కార్యదర్శులుగా మన్సూర్, శంకర్, అన్వర్, వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కోమల హరి, కార్యవర్గ సభ్యులుగా శంభయ్య, మోయిజ్, పుట్టపాక శ్రీను, భద్యానాయక్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ మీడియేటర్ల సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కృషి చేస్తామన్నారు. ప్రభుత్వపరంగా హెల్త్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాల్వలు నిర్మించాలని వినతి

*మిర్యాలగూడ. ఆగస్టు 21 (ప్రభాతవార్త*

పట్టణంలోని ఇస్లాం పురం కాలనీలో మురుగు నీటి సమస్య పరిష్కారం కోసం డ్రైనేజీ కాల్వలు నిర్మించాలని 47 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మొహమ్మద్ అబ్దుల్ అలీం గురువారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అలీం మాట్లాడుతూ తేలిక పాటి వర్షం కురిసినా వార్డు పరిధిలో మురుగు నీరు రోడ్లపై పారుతోందని అన్నారు. వరద నీరు నిర్మూలన తో పాటు దుర్వాసన, దోమల వ్యాప్తి నివారణకు మున్సిపల్ అధికారులు స్పందించి నీరు నిల్వ చేరకుండా డ్రైనేజీ కాల్వలు విస్తరించాలని కమిషనర్ ని కోరినట్లు తెలిపారు.

## భూ నిర్వాసితుల సంబరాలు

### నేడు హైదరాబాదులో ఉద్యోగ నియామక పత్రాలు అందుకోనున్న వైనం

*మిర్యాలగూడ. ఆగష్టు 21 (ప్రభాతవార్త*

నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వం ఈనెల 22న హైదరాబాద్ వేదికగా ఉద్యోగ నియామక పత్రాలు అందించనున్న నేపథ్యంలో గురువారం ప్లాంట్ వద్ద భూ నిర్వాసితులు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నిర్వాసితులు మాట్లాడారు. గౌరవ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కృషితోనే తమకు ఉద్యోగాలు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు.



## ఆర్థిక సాయం అందజేత

*నూతనకల్.. ఆగస్టు 21 (ప్రభాతవార్త:*

మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మేడి వెంకయ్య, మేడి విజయ్ మృతి చెందడంతో వారి చిత్రపటాలకు గురువారం పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం గ్రామస్తులు వారి ఇరువురి కుటుంబాలకు 22 వేల రూపాయలు కింట బియ్యం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లెడ జలంధర్ రెడ్డి, తప్పెట్ల ఉపేందర్,బాదావత్ బద్రి,బానోతు సోమ్లా, పిల్లలమర్రి అశోక్ ,గంట రామకృష్ణ, మేడి నరేష్,గంట రవిశంకర్, నాగరాజు మేడి, గంట సైదులు, గంట ఉపేందర్, గంట వెంకన్న, గంట మధుసూదన్, మేడి భరత్, గంట నితిన్ గంటా వెంకటేశం తదితరులు

## ప్రమాదాల నివారణకు స్పీడ్ బేకర్లు ఏర్పాటు

### సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 21, (ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈనాడు జంక్షన్ చర్చి కాంపౌండ్ పూల సెంటర్ నల్లల బావి , వాణిజ్య భవన్, కుడ కుడ అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. జిల్లా కేంద్రంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ప్రమాదాలు జరగకుండా ముందస్తు ప్రమాదాల నియంత్రణ కొరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజలు రోడ్డుప్రమాదాల బారిన పడకుండా పాఠశాలలు, ముఖ్యమైన కూడళ్ళు, రద్దీ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పశువులను రోడ్లపైకి విడిచిపెట్టరాదని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు.

## ఆలయపునః నిర్మాణానికి సహకరించండి

*మిర్యాలగూడ. ఆగస్టు 21 (ప్రభాతవార్త:*



శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయపునః నిర్మాణానికి దాత లందరూ సహకరించాలని ఆలయ కమిటీ అధ్యక్షులు కోల సైదులు ముదిరాజు అన్నారు. శ్రావణమాస ఆఖరి గురువారం సందర్భంగా అమ్మవారికి నైవేద్యంతో కూడిన బోనం, చీరె సారే, పసుపు,కుంకుమలు, గాజులు సమర్పించి యాటలను కోసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతనమైన దేవాలయ పునః నిర్మాణంలో భాగంగా రూ 69 లక్షల రూపాయల అంచనాలతో పనులు ప్రారంభించగా రూ 55 లక్షల రూపాయలు చందాలు, విరాళాల రూపంలో దాతలు అందించినట్లు తెలిపారు. మిగిలిన పనులు పూర్తయ్యేందుకు అవసరమైన డబ్బుతో పాటు దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి అవసరమైన డబ్బులు సమకూర్చేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఆలయపునః నిర్మాణంలో అందరూ భాగస్వాములై తల్లి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మెరుగు రోశయ్య, బంటు సైదులు, బంటు శ్రీను, లింగంపల్లి శ్రీనివాసు, కొంక వెంకన్న, కోల శ్రీను, మట్టయ్య, రమేష్, శేఖర్ ఈదయ్య, రాంబాబు, పద్మ, విజయ,నిర్మల తదితరులున్నారు.

# తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమస్యలు పరిష్కారం కాలేదు

## ..... విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతారామయ్య

*నేరేడుచర్ల ఆగస్టు 21 ప్రభాతవార్త*

ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం దాటిన ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదని విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య ఆందోళన వ్యక్తం చేశారు, ఆయన గురువారం నేరేడుచర్లలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్వహించిన నేరేడుచర్ల పాలకీడు విశ్రాంత ఉద్యోగుల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ ఐదు డిఏలు ఇవ్వలేదని, రెండు సంవత్సరాలైనా ప్రభుత్వం పిఆర్ సి ఊసే ఎత్తడం లేదని అన్నారు, ప్రజలను ఆర్థికంగా చేయాల్సిన ప్రభుత్వాలు బిక్షమెత్తుకునే విధంగా తయారు చేస్తున్నారని ఆరోపించారు, మేధావుల మోనంతో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు, హెల్త్ కార్డుల మంజూరులో జాప్యం చేస్తుందని ఆరోపించారు, సమస్యలపై జేఏసీ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తుందని వెల్లడించారు, జిల్లాలో ఇప్పటివరకు 11 విశ్రాంత



ఉద్యోగుల భవనాల నిర్మాణం పూర్తయిందని ఇంకా రెండు భవనాల నిర్మాణం పూర్తి కావాల్సి ఉందని తెలిపారు, ఈనెల 23న వృద్ధుల హక్కులపై న్యాయ సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు, రాష్ట్రంలో నేరేడుచర్ల విశ్రాంత ఉద్యోగుల సంఘం చురుకుగా పనిచేస్తుందని రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులకు స్పందించి అమలు చేస్తుందని కొనియాడారు, గత ఎనిమిది నెలలుగా ఉత్సాహంగా సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు, పెన్షనర్ల భవనాలు కావని ఆనంద నిలయాలని అన్నారు, ఆడుతూ పాడుతూ ఉండడం వలన శారీరక మానసిక ఇబ్బందులు తొలగిపోతాయని తెలిపారు, అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పోతుగంటి సత్యనారాయణ, కోశాధికారిగా బండి బుద్ధారెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా చావా వీరభద్రరావు, గౌరవ అధ్యక్షుడిగా పులిజాల వెంకటరమణారావు, ఉపాధ్యక్షుడిగా ఉప్పల లక్ష్మారెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలుగా పల్లె థెరిస్సా, ప్రచార కార్యదర్శిగా జిలకర రామస్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మోత్కూరి వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శిగా మేడిపాల లక్ష్మీ కాంతమ్మ, జిల్లా కౌన్సిలర్లుగా జిన్నారెడ్డి వీరారెడ్డి, రూపవతి మంగ్య,లు ఎన్నికయ్యారు ఎన్నికల అధికారులుగా విద్యాసాగర్ రావు జగన్మోహన్ రావులు వ్యవహరించారు, ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, కోదాడ హుజూర్ నగర్ నేరేడుచర్ల అధ్యక్షులు శ్రీనివాసరావు సోమయ్య చింతకుంట్లపూర్ణచంద్రారెడ్డి, పులిజాల వెంకటరమణరావు, బొద్దుపల్లి సుందరయ్య, కొప్పుల రంగారెడ్డి, పోతుగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు




# గ్రామాలలో పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలని వినతి



*నేరేడుచర్ల ఆగస్టు 21 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణం,గ్రామాలలో పారిశుద్ధ సమస్యలను వెంటనే పరిష్కరించాలనిసిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం నేరేడుచర్ల మండలం పరిషత్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ హుజూర్ నగర్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీలు మునిసిపాలిటీ ల కు ప్రభుత్వం స్థానిక సంస్థల నిధులు మంజూరు చేయాలని కోరారు, గ్రామాల లో పారిశుధ్యం అధ్వానంగా ఉండి మురికి కాలువలు శుభ్రం చేయకపోవడం వలన దోమలు ఈగల తొ దుర్వాసన విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారనిఅన్నారు.ఈ కార్యక్రమంలో టియు సీఐ డివిజన్ కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, వ్యవసాయ రైతు కూలి సంఘం జిల్లా నాయకులు అంబటి బిక్షం, టి యు సి ఐ జిల్లా నాయకులు షేక్ రజాక్, పి వై ఎల్ జిల్లా నాయకులు ఉబ్బపల్లి సైదులు, నియోజకవర్గ నాయకులు వడ్లకొండ వెంకటేశ్వర్లు, పిఓడబ్ల్యు చందనబోయిన లక్ష్మి వేమునూరు పావని, సయ్యద్ రేష్మ, సిరికొండ శ్యామల, సట్టు నాగేందర్ పాల్గొన్నారు

# వేపలసింగారంలో ఘనంగా ముత్యాలమ్మ జాతర...

*హుజూర్ నగర్ రూరల్ ,ఆగస్టు 21, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వేపల సింగారం గ్రామంలో ముత్యాలమ్మ జాతరను గురువారం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.తెల్లవారుజాము నుండే భక్తులు ముత్యాలమ్మ దేవాలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మహిళ భక్తులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి పూజలు



నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని ఆకాంక్షి ంచారు. అనంతరం మాజీ సర్పంచ్ శిరీషను పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చదపాంగు వెంకటేశ్వర్లు ,చదపక ఉదయ భాస్కర్ ,పుట్ట గోపి చరణ్,చదపంగు నరసింహా రావు, దిరిశాల మనోజ్, మీసాల శ్రీను ,కొమ్ము నాగేంద్రబాబు,సతీష్,నాగేష్

## గుండెపోటుతో జూనియర్ అసిస్టెంట్ మృతి

*గరిడేపల్లి,ఆగస్టు 21 ప్రభాతవార్త :*

గరిడేపల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ జియావుద్దీన్ (55) గుండెపోటుతో గురువారం ఆకస్మికంగా మృతి చెందాడు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణానికి చెందిన జియావుద్దీన్ సాధారణ బదిలీలలో భాగంగా గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చారు. మూడు సంవత్సరాలుగా పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా



విధులు నిర్వహిస్తున్నారు. రోజు లాగానే పాఠశాలకు వచ్చి నిధి నిర్వహిస్తూ తోటి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఒక్కసారిగా నేలకొరిగాడు. వెంటనే పక్కనే ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యాధికారిని పిలిపించి చూపించగా అప్పటికే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. అప్పటివరకు తమతో ఉండి విధులు నిర్వహిస్తున్న వ్యక్తి ఒకేసారి గుండెపోటుతో గొప్పకూలి మృతి చెందడంతో పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులంతా దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతి పట్ల మండల విద్యాధికారి చత్రు నాయక్, సహచర ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. చనిపోయిన జియావుద్దీన్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## రెవెన్యూ రికార్డులను మార్చిన వ్యక్తిపై కేసు నమోదు

*గరిడేపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :*

రెవెన్యూ రికార్డులను మార్చిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు గరిడేపల్లి ఎస్ ఐ చలికంటి నరేష్ గురువారం విలేకరులకు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కల్మలచెరువు రెవెన్యూ శివారు పరిధిలో రమావత్ నాగమణి అనే మహిళకు 59వ సర్వే నెంబర్లు వ్యవసాయ భూమి ఉందని తెలిపారు. 2010 2011 రెవెన్యూ పహాని నందు భుక్యా శంకర్ అనే వ్యక్తి నాగమణి పేరును వైట్నర్ తో తొలగించి తన పేరును పట్టాదార్ కాలం నందు రాసుకుని మోసం చేశాడని గరిడేపల్లి తహసిల్దార్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు .. శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 21 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలో శ్రీచైతన్య స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ ప్రతిమకు ఈనెల 16 నుంచి 21 గురువారం వరకు నిత్య పూజలు, భ గవద్గీత, శ్లోకపారాయణము, త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి, ఇందు జ్ఞానవేదిక హుజూర్‌నగర్ ...కోదాడ ఉత్స వ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించా రు. చివరిరోజైన 6వ రోజు శ్రీకృష్ణ ప్రతిమను పట్టణంలో భక్తుల నడుమ ఊరేగించి భగవంతుడైన శ్రీకృష్ణుడి గొప్పతనాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్స వ కమిటి అధ్యక్షులు పోతు వెంకటేశ్వర్లు,బండి రామారావు,ఇతర భక్తబృందం పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరు

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 21 ప్రభాతవార్త*

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎస్‌టియు టీచర్స్ యూనియన్ రాజీలేని పోరాటం చేస్తుందని ఎస్‌టియు రాష్ట్ర నాయకులు కె.వి.సత్యనారాయణ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంతోపాటు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఎస్‌టియు నాయకులు అత్తి వెంకటేశ్వర్లు,మా బాషా,ఆర్.శ్రీనివాసరావుతో కలిసి ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులకు పెండింగ్ కరువు భత్యం, వేతన బకాయిల చె ల్లింపుతోపాటు కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు చేపడుతున్న సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలూరు అంజయ్య,చేపూరి నర్సింహారావు,ఎంబి.విజయ్‌కుమార్,జక్కుల జయరాం,కళింగారెడ్డి,పెండెం రాంబాబు,రామిశె ట్టి వీరనారాయణ,కర్నె వెంకటేశ్వరరావు,అల్వాల మురళి,ముక్కా సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్ దిన్న లో వైభవంగా బోనాల పండు



*నేరేడుచర్లఆగస్టు 21 ప్రభాతవార్త*

పెంచికల్ దిన్న గ్రామంలోశ్రావణమాసం సందర్భంగా గురువారం గ్రామ దేవత ముత్యాలమ్మకు భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించుకున్నారు. మహిళలు వేకువజామునే తలంటు స్నానమాచరించి ప్రత్యేకంగా నైవేద్యలను తయారు చేసుకొని కొత్త కుండకు పసుపు, కుంకుమ పూసి బొట్టు పెట్టి బోనం ఎత్తుకొని మేళతాళాల నడుమ ఊరేగింపుగా తరలివెళ్లారు. అమ్మ ముత్యాలమ్మ మా కొర్కెలు తీర్చమ్మ అంటూ గ్రామదేవతకు మొక్కలు చెల్లించుకున్నారు. గ్రామం మొత్తం ఒకేసారి ముత్యాలమ్మకు బోనాలు సమర్పించడంతో కోలాహలంగా కనిపించింది

## అంజలి విద్యార్థులకు కంపోస్ట్ ఎరువు పై అవగాహ

*నేరేడుచర్ల ఆగస్టు 21 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ లో100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 81 వ రోజుగురువారం 15వ వార్డులోని అంజలి స్కూల్ విద్యార్థులకు ప్రజలకు తడి చెత్త పొడి చెత్త ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించారు, డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు డెంగ్యూ మలేరియా రాకుండా తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు. నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు, 9, 2వ వార్డులలోని పాత నేరేడుచర్ల రోడ్ విద్యానగర్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలోఆర్ ఓ జి.శ్రీనివాస రావు , కార్యాలయ, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి పేదవాడికి ఆహార భద్రత రేషన్ కార్డు అందిస్తాం

ఇందిరమ్మ ఇళ్లు ఆహార భద్రత రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ
ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మోటకొండూర్,ఆగస్టు 21,(ప్రభాతవార్త): అర్హులైన ప్రతి పేదవాడికి కొత్త ఆహార భద్రత రేషన్ కార్డు అందిస్తామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మోటకొండూర్ మండల కేంద్రంలో మహాలక్ష్మి ఫంక్షన్‌హాల్ లో గురువారం నూతనంగా మం జూరైన ఆహారభద్రత రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి కొత్త రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. మండలం లో నూతనంగా 928 ఆహార భద్రత రేషన్ కార్డు లు, 3628 యూనిట్లు ఆడ్ చేయడం జరిగిందని తెలిపారు. గత పదేళ్ల ప్రభుత్వంలో ఏనాడు కూడా పేదవాడికి రేషన్ కార్డులు ఇవ్వడం కానీ, యాడ్ చేయడం కానీ జరగలేదని, ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడు రేషన్ కార్డు కలిగి ఉండాలని శ్రీమంతుడిలాగా సన్న బియ్యం తో భోజనం చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి



రేవంత్‌రెడ్డి రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. వ్యవసాయానికిపెట్టుబడి సాయం కింద రైతు భరోసా పేరుతో ఎకరానికి రెండు దఫాలుగా 6000ల చొప్పున రూ.12 వేలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడి కి విద్యుత్ బిల్లు లేకుండా ఉచితంగా కరెంటు అందించడం జరుగుతుందన్నారు. 1300 ఉన్న వంటగ్యాస్ సిలిండర్ ను రూ.500లకే అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్‌సౌకర్యం కల్పిస్తూ మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వస్తుందని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమ న్నారు. నూతనంగా రేషన్ కార్డులు మంజూరైన



లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతు ల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్ డి ఓ క్రిష్టా రెడ్డి,సి ఐ శంకర్ గౌడ్,స్పెషల్ ఆఫీసర్ నరసింహారావు,ఎంపిడిఓ ఇందిర, తహ సిల్దార్ నాగదివ్య,ఆర్ఐ లు రామారావు, ఆసీఫ్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘు నాథరాజు, జిల్లా నాయకులు పచ్చిమట్ల మదార్ గౌడ్,తండ పాండురంగం గౌడ్, కొంతం మోహన్ రెడ్డి,భూమండ్ల శ్రీనివాస్, గందమల్ల జాంగీర్, బాల్ద రామకృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు బుగ్గ కొంరయ్య,క్యాసగల్ల చందు, మహిళా నాయకు రాల్లు బోట్ల కవిత, పచ్చిమట్ల మాదవి, వివిధ గ్రామాల తాజా మాజీ ఎంపీటీసీ లు సర్పంచులు వివిధ, గ్రామశాఖ అధ్యక్షులు, తదితరులు , పాల్గొన్నారు.




## రెడ్డి కార్పొరేషన్ ఈడబ్ల్యూఎస్ ప్రకటించాలి

రెడ్డి జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ మేక సోమిరెడ్డి

రాజాపేట, ఆగస్టు 21 (ప్రభాతవార్త): రెడ్డి కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ కమిషన్ లను వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో రాజాపేట మండలం నమిల గ్రామానికి చెంది న మేక సోమిరెడ్డి పాల్గొన్నారు.గురువారం ఆయన వివరాలు చెప్పారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్‌రెడ్డి, రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టంగారి మాధవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేక సోమిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు పోరెడ్డి కవితారెడ్డి, నీరుడు దయాకర్ రెడ్డి,ఎంమల సాగర్‌రెడ్డి,మొగుళ్ల నరేందర్‌రెడ్డి, తదితర రెడ్డి సంఘాల అధ్యక్షులు పలువు రురెడ్డి నాయకులు పాల్గొని విజయవంతం చేసినట్లు ఆయన చెప్పారు. విజయవంతంలో భాగస్వామ్యమైన వారికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




## మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీకి కలెక్టర్ ను ఆహ్వానించిన అంజయ్య స్వామి

రాజాపేట, ఆగస్టు 21 (ప్రభాతవార్త):



కైలాస పురం ఆలయ వ్యవస్థాపక అర్చక స్వాములు, ఐవిఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్, భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజ య్య స్వామి గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావును కలిసి సత్కరించారు. వినాయక చవితి సందర్భంగా మట్టి ప్రతిమ ల ఉచిత పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని కలెక్టర్ ను ఈ సందర్భంగా అంజయ్య స్వామి ఆహ్వానించారు.గత 8 సంవత్సరాలుగా జిల్లాలో ఉచితంగా మట్టి వినాయకుని విగ్రహాలను పంపిణీ చేస్తున్న విష యాన్ని జిల్లా కలెక్టర్ కు తెలువగా అంజయ్య స్వామిని ప్రత్యేకంగా అభినం దించారు.పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా ఉండే మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తూ అంజయ్య స్వామి ఆదర్శంగా నిలుస్తున్నారని కలెక్టర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. స్వంత ఖర్చులతో ఆధ్యాత్మిక కార్యక్రమాలను పెంపొందిస్తూ, వినాయక నవరాత్రి ఉత్సవాలకు ప్రోత్సాహం చేస్తూ, మార్గదర్శకమైన మట్టి ప్రతిమలను అందించడం అంజయ్య స్వామి చేస్తున్న గొప్ప కార్యమని ఈ సందర్భంగా కలెక్టర్ కితాబిచ్చారు. వినాయక మట్టి ప్రతిమల పంపిణీకి ముఖ్యఅతిథిగా కలెక్టర్ ను హాజరుకావాలని కోరగా ఆయన ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించారు. అంజయ్య స్వామి వెంట ఐవిఎఫ్ జిల్లా వాణిజ్య శాఖ అధ్యక్షులు రెడ్ క్రాస్ సంఘ సేవకులు కుకుటపు చంద్రశేఖర్ తో కలిసి కలెక్టర్ ను అంజయ్య స్వామి సత్కరించారు.

## నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణానికి భూమిపూజ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట ఆగస్టు 21 ,(ప్రభాతవార్త):



పట్టణంలో మున్సిపల్ నూతన కార్యాలయానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. 3 కోట్ల 20 లక్షల పంచాయతీ రాజ్ నిధులతో నిర్మిస్తున్నామని తెలిపారు అనంతరం 12,9,10వార్డుల నుండి పాతగుట్ట చెక్ పోస్ట్ వెనుకాల వరకు నిర్మాణం చేయనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడ మే తన ధ్యేయమన్నారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎరుకల సుధా హేమేంధర్‌గౌడ్,5 వ వార్డ్ కౌన్సిలర్ మున్సిపల్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం,ముక్కెర్ల మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు బందారపు బిక్షపతి, తహసిల్దార్ గణేష్ నాయక్, ఎంపీడీవో నవీన్ కుమార్, సిపిఐ నాయకులు పేరబోయిన పెంటయ్య మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ చెరువు వద్ద ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు

యాదగిరిగుట్ట, ఆగస్టు 21, (ప్రభాతవార్త):



మండలంలోని మల్లాపూర్ గ్రామంలోని చెరువు మత్తడి వద్ద,కట్టమైసమ్మ తల్లికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.గంగమ్మకు సారె,చీర,పసుపు,కుంకుమ్ములు, సమర్పించి కొబ్బ రికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈమధ్య కురుస్తున్న వర్షాలకు నీరుచెరువులోకి చేరి అలుగు పారుతుండడంతో గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుల్లపల్లి భరత్ గౌడ్, మల్లేష్ బిక్షపతి ఎర్ర ఐలయ్య,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజాపేటలో రుద్ర హోమం, రుద్రాభిషేకం

రాజాపేట, ఆగస్టు 21 ,(ప్రభాతవార్త):



మండల కేంద్రమైన రాజాపేట లోని మహిమాన్విత సకల దేవతా నిలయమైన అతి పురాతన శ్రీ రామకృష్ణ సాయి మందిరం లో మాస శివరాత్రి సందర్భంగా గురువారం రుద్ర హోమం, రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా నిర్వహించారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్త పర్యవేక్షణలో ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ పూజ కార్యక్రమాలను నిర్వహించగా, రంగ నరసింహులు లక్ష్మి పుణ్య దంపతులు పూజా కార్యక్రమాలను జరిపారు. ఉదయం రుద్ర హోమం సాయంత్రం లఘున్యాస పూర్వక రుద్రాభిషేకం ప్రత్యేక పంచామృత అభిషేకాలు ఫల రసాభిషేకాలు సాంప్రదాయ దుస్తులతో భక్తజనులు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక భజనలు శ్రీ స్వామివారి నామస్మరణతో ప్రాంతమంతా మారం రోగింది. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ భక్తులకు వేద ఆశీర్వచనం చేశారు.

## మృతురాలి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదార్ సాయం

రాజాపేట, ఆగస్టు 21 (ప్రభాతవార్త):



రాజాపేట మండల కేంద్రంలోని పెద్ద లచ్చమ్మ మరణించగా గురువారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు నమిల మహేందర్ గౌడ్, మల్లికార్జున్, బాబు, కనకయ్య, మల్లేశం, రవి, ప్రభాకర్, లక్ష్మణ్, అవినాష్, చింటూ, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంగ్లీ కుటుంబానికి సాయం చేసిన డిసిసి ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాంజీ నాయక్ చౌహాన్

రాజాపేట, ఆగస్టు 21 ,(ప్రభాతవార్త):



రాజాపేట మండలం పుట్టగూడెం తండాలో ఇటీవల మూడావత్ మంగ్లీ మరణించగా కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం ను యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్ గురువారం సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు భూక్య చందు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సీతారాం నాయక్, మాజీ ఉపసర్పంచ్ మంచ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు భూక్య శ్రీకాంత్, శ్రీను నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు నష్ట పోయిన రైతంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

తుంగతుర్తి. ఆగస్టు 21. (ప్రభాతవార్త) గత 15రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు. వంక లు ఉప్పొంగి చెరువులు అలుగులు పోయడంతో రైతుల పంటలు మునిగి నీరు నిల్వ ఉండడంతో నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలు గ్రామాల్లో రహదారులు వర్షాలకు దెబ్బతిని రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధం పట్టించుకొనే నాధుడు లేక సీజనల్ వ్యాదులు ప్రభాలుతున్నాయని అన్నారు .దోమల నివారణ కు ఫాగింగ్ చేయించాలని బజార్లల్లో మరోసారి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే సామెల్ వెంటనే అన్ని డిపార్ట్ మెంట్ల అధికారులతో రివ్యూ చేసి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ



సమావేశం లో బి ఆర్ ఎస్ నాయకులు గోపగాని రమేష్,అఖిల్,గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీ లేక పరేషాన్

*పెన్ పహాడ్, ఆగస్టు 20( ప్రభాతవార్త)*

పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయలు తో మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నిర్మించిన ప్రహరి నిర్మించకపోవడంతో ఆవరణంలో పశువులు, పందులు సంచరిస్తున్నాయి. దీంతో విద్యార్థినిలు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రహరీ లేక వాతావరణ అపరిశుభ్రంగా మారుతుంది. దీనికి తోడు ఆవరణంలో వర్షపు నీరు పడి పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని వాపోయారు. పాఠశాల ఆవరణము హరితహారంలో నాటిన మొక్కలకు రక్షణ లేకుండా పోతుంది. దీనికి తోడు విద్యార్థినిలు ఆటలాడుదామంటే ప్రహరీ లేక బయటి వ్యక్తులు వస్తారేమో అని బయటకు



వెళ్లాలంటేనే సంకోచిస్తున్నారు. విద్యార్థులు స్వేచ్ఛ వాయువులు పిలుస్తూ స్వేచ్ఛగా ఆటలు ఆడాలంటే ప్రహరీ నిర్మించాలని విద్యార్థినిలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

## సమాజంలో వృద్ధులను గౌరవించడం మనందరి బాధ్యత

*తుంగతుర్తి. ఆగస్టు 21. ప్రభాతవాస్తమాజంలో*

వృద్ధులను గౌరవించడం మనందరి బాధ్యత అని తుంగతుర్తి లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనములో జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులను సన్మానించి మాట్లాడుతూ సమాజంలోని వృద్ధులు మన తల్లిదండ్రులతో సమానమని వారిని గౌరవించడం, అవకాశం ఉన్నచో సేవలు చేసుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగులు ఒరుగంటి సరోజినమ్మ అంతయ్య,తల్లాడ నారాయణ ,బండారి రాములు




లను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి లైన్స్ క్లబ్ కోశాధికారి గుండగని రాము కోఆర్డినేటర్లు ఒరుగంటి శ్రీనివాస్, ఒరిగంటి సుభాష్ ఎనగందుల సంజీవ, ఎనగందుల గిరి, వేణు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలను పొందాలి

*సూర్యపేట టౌన్, ఆగస్ట్ 21, ప్రభాతవార్త*



:వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన జె ఎస్ బ్రదర్స్ మెన్స్ అండ్ కిడ్స్ వేర్ బట్టల షాపును ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ వ్యాపారంలో ప్రజల మన్ననలను పొందినప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు.వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు.సూర్యాపేట పట్టణం జిల్లా కేంద్రంగా మారిన తర్వాత పెద్ద నగరాలకే పరిమితమైన కంపెనీలు, షాపింగ్ మాల్స్, నేడు నగరంలో ఏర్పాటు చేశారు అని అన్నారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, సూర్యాపేట జిల్లా యూత్ అధ్యక్షులు ఎలిమినేట్ అభినయ్, చింత రమేష్, రావుల రాంబాబు, 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్పరాజ్ రమేష్, నిర్వాహకులు జాటోత్ సురేష్ జాటోతు జితేందర్, సురేష్ తదితపిరులు పాల్గొన్నారు.

## గండూరి షాపింగ్ మాల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త*

:నాణ్యమైన వస్త్రాలు విక్రయించి వినియోగదారుల మన్ననలు పొందుతూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని మాజీ మంత్రి, సూర్యాపేశాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజి రోడ్లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ నూతనంగా ఏర్పాటు చేసిన గండూరి షాపింగ్ మాల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలు, పురుషులు మెచ్చేలా సరికొత్త మోడల్స్ ను పరిచయం చేస్తూ 30సంవత్సరాల విశేష అనుభవంతో గండూరి షాపింగ్ మాల్ ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. అందరికి అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలను విక్రయిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షి ంచారు. గండూరి షాపింగ్ మాల్ సేవలను సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గండూరి షాపింగ్ మాల్ నిర్వాహకులు బీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్, మాజీ కౌన్సిలర్ గండూరి పావనిలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, సవరాల సత్యనారాయణ, గండూరి శంకర్ తో పాటు మాజీ ప్రజాప్రతినిదులు, నాయకులు, వస్త్ర వ్యాపారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త



## తహసిల్దార్ కు ఘనంగా సన్మానం

*తిరుమలగిరి ఆగస్టు 21 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండల తహసిల్దార్ హరిప్రసాద్ కు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. తాసిల్దార్ అవార్డు రావడంతో బుధవారం కార్యాలయంలో సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జాన్ మమ్మద్, సర్వేయర్ జోసెఫ్, సుజిత్ రెడ్డి, జార్జ్ రెడ్డి, అనిత, మధు సుభద్ర చందు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కృత్రిమ కొరతను సృష్టిస్తే చట్టపరమైన చర్య తీసుకుంటాం

*తుంగతుర్తి. ఆగస్టు 21. ప్రభాత వార్త*



కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ దయానందం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సంకల్ప ,సాయి కృష్ణ ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్ దుకాణం తనిఖీ చేసి మాట్లాడుతూ ఎమ్మార్పీ ధరలకు కంటే ఎక్కువ ధరలకు విక్రయించకూడదని అన్నారు. షాపు ముందు ఎరువుల ధరల పట్టిక ఏర్పాటు చేయాలని అన్నారు. యూరియా కొరత సృష్టించకూడదని అన్నారు. అనంతరం ఆయా దుకాణాల్లోని రిజిస్టర్లను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ ఎస్సై క్రాంతి కుమార్ ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రాజకీయ ఎదుగుదలను తట్టుకోలేక రేఖ పై తప్పుడు ప్రచారం

*నాగారం ఆగస్టు 21 ప్రభాత వార్త*

బీసీ సామాజిక వర్గానికి చెందిన బోయలపల్లి రేఖ రాజకీయ ఎదుగుదలను తట్టుకోలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాజుల వీరయ్య అన్నారు.పేదప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో నిరంతరం కృషి చేస్తున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి-సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్తూ, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తు ప్రతిపక్షాల అసత్య ఆరోపణలను ఎండగడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకురాలు గురించి కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ అయ్యారు అనే తప్పుడు ప్రచారం చేయడం సిగ్గు చేటు అని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి టీపీసీసీ అధ్యక్షులు పై ఆమె అనుచిత వ్యాఖ్యలు చేశారని చెప్పడం పూర్తిగా అసత్యం కుట్రపూరితం అన్నారు.ఇది కేవలం ఒక మహిళా నాయకురాలిని కించపరచి అట్టడుగు వర్గాల నుంచి ఎదిగిన నాయకత్వాన్ని అడ్డుకోవాలనే దురుద్దేశపూరిత ప్రయత్నం మాత్రమే.తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు మీద ఇలాంటి బురదచల్లే ప్రయత్నాలు మళ్లీ పునరావృతమైతే తీవ్ర పరిణామాలు తప్పవు అని హెచ్చరించారు.

## దత్త విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేసిన కలెక్టర్ హనుమంతరావు

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త*

విద్యలో వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో తనవంతు సహాయంగా అందించేందుకు ముందుకు వచ్చినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు తెలిపారు. గత పదో తరగతి వార్షిక పరీక్షల సమయానికి ముందు విద్యలో వెనుకబడిన పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు శేరిగూడెంకు చెందిన భరత్ చంద్రా అనే విద్యార్థిని దత్తత తీసుకున్నాడు. నాటి నుంచి నేటి వరకు ఆ కుటుంబానికి ప్రతి మూడు మాసాలకు ఒక్కసారి ఆ గ్రామాన్ని సందర్శించి నిత్యవసర సరుకుల నిమిత్తం సమకూర్చిన రూ.5 వేలను అందిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం శేరిగూడెంకు చేరుకుని కలెక్టర్ హన్మంతరావు భరత్ చంద్ర కుటుంబానికి తనవంతు సహాయంను అందజేశారు. ఆరోగ్య పరంగా బలహీనంగా ఉన్న విద్యార్థికి మండల వైద్యాధికారికి కలెక్టర్ ఫోన్ చేసి రక్త పరీక్షలను చేయించి సరైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎంచుకున్న లక్ష్యంను



చేరేంత వరకు తాను వెన్నంటి ఉంటానన్నారు. కాగా గ్రామానికి వచ్చిన కలెక్టర్‌కు ఆర్టీసి బస్సు సౌకర్యం లేదన్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాగా వెంటనే స్పందించిన కలెక్టర్ నల్లగొండ ఆర్టీసి మేనేజర్‌కు ఫోన్ చేసి ఆర్టీసి బస్సును ఏర్పాటు చేయాలని సూచించారు. అంతకు ముందు చిమిర్యాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి పరిశీలించారు. పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఆయన వెంట చౌటుప్పల్ ఆర్డిఓ వి.శేఖర్‌రెడ్డి, తహాశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ ప్రమోద్‌కుమార్, ఎంపిఓ నర్సింహారావు, పంచాయతీ కార్యదర్శి సుభాష్ తదితరులున్నారు.

## గుండాలలో పాఠశాల స్థాయి క్రీడోత్సవాలు

*గుండాల, ఆగస్టు 21:*

గుండాల మండలంలోని విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి పాఠశాల స్థాయి క్రీడోత్సవాలను ఈనెల 25, 26 తేదీల్లో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి మన్నె అగ్గి రాముడు ప్రకటించారు. మండల కేంద్రంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఈనిర్ణయంతీసుకున్నారు.అండర్14 విభాగం: జనవరి ఒకటి 2012లోపు జన్మించిన విద్యార్థులు ,అండర్17 విభాగం: జనవరి ఒకటి 2009లోపు జన్మించిన విద్యార్థులు మాత్రమే పోటిలో పాల్గొనాలన్నారుప్రతి విద్యార్థి పాఠశాల బోనఫైడ్ సర్టిఫికేట్ తో హాజరుకావాలని స్పష్టం చేశారు.ఈనెల 25, 26న జరిగే ఈ క్రీడోత్సవాల్లో బాల, బాలికల విభాగాల వారీగా క్రింది క్రీడలు నిర్వహిం



చనున్నారు:కబడ్డీ,ఖోఖో,వాలీబాల్,అథ్లెటిక్స్ (పరుగులు, లాంగ్ జంప్ పోటీలు నిర్వహించనున్నారు.ఈ సమావేశంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, వ్యాయామ ఉపాధ్యాయులు నర్సి రెడ్డి, అమరేందర్, బాలరాజు, కృష్ణవేణి, మహేష్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాలన్నీ ఒట్టి డ్రామాలే

### మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్



*గుండాల , ఆగస్టు 21 ప్రభాతవార్త*

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను దారి మళ్ళించడానికే ధర్నాల డ్రామా నిర్వహిస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆరోపించారు .గురువారం ఆయన గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలపై కపట ప్రేమ వలక పోస్తూ ధర్నాల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు చేస్తుందని ఆయన ఆరోపించారు .బీసీలపై చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర మంత్రివర్గంలో 42 శాతం కోట అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల్లో ఉన్న నామినేటెడ్ పదవుల్లో 42 శాతం బీసీలను ఎంపిక చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన ఎద్దేవా చేశారు .ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరిస్తూ దాట వేసే ధోరణి అవలంబిస్తున్న ముఖ్యమంత్రి కి వచ్చే స్థానిక ఎన్నికల్లో వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గత 20 నెలలుగా ఏ ఒక్కరికి కొత్తగా పెన్షన్ మంజూరు చేయలేని దద్దమ్మ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు మండలంలోని అనంతారం, తుర్కల షాపురం గ్రామంలో ఇటీవల చనిపోయిన బొంగు రాములు ,పురుగుల కొమరమ్మ కుటుంబాలను ఆయన పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు .యూరియా కొరత ఏర్పడి అన్నదాతలు ఆందోళనల చెందుతుంటే పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .ఆయన వెంట మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గిరి కత్తుల శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు మద్దుల బాల్ రెడ్డి,బొంగు శ్రీశైలం ,తుమ్మ చిన్నపరెడ్డి ,జక్కుల బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలను వెలికి తీయడమే జర్నలిజం

### అధికారుల పనితీరును అద్దం పడుతున్న “వార్త“ : జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి ,ఆగస్టు 21 ( ప్రభాతవార్త*



ప్రజల హక్కులకు అండగ నిలుస్తూ, అధికారుల పనితీరుకు అద్దం పడుతూ “వార్త“ దినపత్రిక వార్తల ద్వారా చేస్తున్న సేవలు అభినందనీయమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కితాబిచ్చారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతరావు “వార్త“ జాతీయ దినపత్రిక 29వ, వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 29 సంవత్సరాలుగా “వార్త“ జాతీయ దినపత్రిక నిష్పక్షపాతంగా వార్తలు రాస్తున్నాయని తెలిపారు. వార్తాపత్రికకు నిర్వచనం గా కొనసాగుతున్నట్లు కలెక్టర్ చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం



గ్రామాల అభివృద్ధి కోసం అన్ని శాఖల అధికారులు నిరంతరం తమ సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ ప్రజా చైతన్యం పెంచిన ఘనత వార్త దినపత్రికకు ఉందన్నారు .అన్ని మండలాల వార్త విలేకరుల బృందం పనితీరు ను ఆయన అభినందిస్తూ బ్యూరో పురుగుల మల్లేశం చేస్తున్న కృషి నాయకత్వం పట్ల ప్రశంసలు చేసిన జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించారు. వార్త దినపత్రిక యాజమాన్యానికి జర్నలిస్టుల బృందానికి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా వార్త బ్యూరో పురుగుల మల్లేశం, భువనగిరి, యాదగిరిగుట్ట ,చౌటుప్పల్ ఆర్సి ఇంచార్జి లు ఆరు ముళ్ళ సుదర్శన్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,ఉప్పల రమేష్, జర్నలిస్టులు ఎమ్మె బాలరాజు, కుల్ల సిద్దులు, పెండెం రవికుమార్, చామల మహేందర్ రెడ్డి, తాళ్లపాక మహేష్, ఎలిగేటి దీపక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు...




## ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం పాటుపడతాం

*చౌటుప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో తమవంతు కృషి చేయడం జరుగుతుందని పంజాబ్ నేషనల్ బ్యాంకు మేనేజర్ జె.స్వప్న అన్నారు. పట్టంలోని 10వ వార్డులోని బిసి కాలనీ ప్రాథమిక పాఠశాలకు పంజాబ్ నేషనల్ బ్యాంకు జోనల్ ఆఫీసర్ సహకారంతో సమకూర్చిన రంఎడు బీరువాలు, స్పీకర్‌లను గురువారం బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు కర్నె శివకుమార్, ప్రధానోపాద్యాయులు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మేనేజర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభావతి, దుర్గాబాయి తదితరులున్నారు.

## సోమనాధ క్షేత్రంలో అఖండ మహా మృత్యంతజ యాగం

*చౌటుప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సోమనాధ క్షేత్రంలో మాస శివరాత్రిని పురస్కరించుకుని గురువారం మాజీ కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, సందగళ్ల విజయ సతీష్‌గౌడ్‌లు అఖండ మహా మృత్యంతజయ యాగం నిర్వహించారు. సోమనాధ క్షేత్రంకు వారు సమకూర్చిన వెండి పాదుకలను క్షేత్రం నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు మాణిక్యం, వేముల నర్సింహా, గట్టు ప్రభాకర్, అప్పిడి రాంరెడ్డి, బడుగు సావిత్రి, సూరపల్లి లలిత, కర్నాటి శ్రీనివాస్, సోమనాధ్ క్షేత్ర భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు నరోత్తంరెడ్డిని కలిసిన బిజెపి నాయకులు

*బీబీనగర్ 21 ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక అయినా సందర్భంగా గూడూరు నరోత్తమరెడ్డిని ఆ పార్టీ మండల నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు భువనగిరి సదానందం గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు అప్పిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ధరావత్ బాల్య నాయక్, ఓబీసీ కార్యదర్శి పసులాది రామచందర్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బిట్ల రవి, అప్పిరెడ్డి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య నిర్వహణకు అత్యవసర నిధులు కేటాయించాలి

*నాగారం ఆగష్టు 21 ప్రభాత వార్త*



గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ కొరకు అత్యవసర నిధులు కేటాయించాలని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నాగారం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ అక్తర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత పది పదిహేను రోజుల నుండి విపరీతంగా వర్షాలు కురుస్తున్నందున వరద తాకిడికి గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ మొత్తం దెబ్బతిన్నదని మురుగు కాలువలు పేరుకుపోయి వీధుల వెంట నీటి గుంటలు చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. ఇండ్ల పరిసరాలలో నిలిచిన వరద నీరు బురద, ఈగలు, దోమలకు నిలయాలు గా మారి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాల బారిన ప్రజలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో త్రాగునీరు కలుషితమవుతున్నాయని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుచుటకు గ్రామపంచాయతీ ల వద్ద తగినన్ని నిధులు లేనందువలన పారిశుద్ధ్య కుంటు పడిందని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీలకు పారిశుద్ధ్య పనుల నిర్వహణ కొరకు అత్యవసర నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ప్రభుత్వం నిధులు కేటాయించని పక్షంలో భవిష్యత్తులో తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల సహకారంతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మయ్య డివిజన్ నాయకులు మామిడి సుధాకర్ రాయల రాజ్ కుమార్ శిరీష వెంకన్న రాము తదితరులు పాల్గొన్నారు

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని మహారాష్ట్ర కి చెందిన వ్యక్తి మృతి

*మిర్యాలగూడ. ఆగష్టు 21 ప్రభాతవార్త*

గుర్తు తెలియని వాహనం ఢీ కొని బుధవారం రాత్రి మహారాష్ట్ర కి చెందిన సోమనాథ్ ఉత్తమ్ గారడి అనే వ్యక్తి మృతి చెందాడు. మిర్యాలగూడ రూరల్ 2 ఎస్ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని హైమద్ నగర్ కాలనీకి చెందిన సోమనాథ్ ఉత్తమ్ గారడి(27) అనే వ్యక్తి రెండేళ్లుగా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటులో సూపర్వైజర్గా పని చేస్తున్నాడు.



ఇటీవల ఆనారోగ్యానికి గురైన సోమనాథ్ మందుల కోసం మిర్యాలగూడకు వస్తుండగా మండలంలోని కొత్తగూడెం శివారులో గుర్తు తెలియని వాహనం ఢీ కొని తీవ్ర గాయాలపాలయ్యాడు. 108 వాహనంలో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. సోమసాద్ బంధువు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టు మార్టం అనంతరం మృతదేహాన్ని బందువులకు అప్పగించడగా స్వగ్రామానికి తీసుకెళ్లారు.

## సద్దలచెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికను రూపొందించాలి

*సూర్యాపేట, ఆగష్టు 21, ప్రభాతవార్త:*

పట్టణంలోని గురువారం సద్దలచెరువును కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువు పక్కన ఖాళీ ప్రదేశంలో పిచ్చి మొక్కలను తొలగించి అందమైన పూల మొక్కలు నాటి ఆహ్లాదకర వాతావరణం సృష్టించాలని ఆదేశించారు. మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ ప్రకారం సద్దల చెరువు పరిధి ఎక్కడ వరకు ఉన్నదో మున్సిపల్ కమిషనర్ ను, సద్దల చెరువు ఎఫ్ టి ఎల్ పరిధి ఎక్కడ ఉన్నదో ఇరిగేషన్ అధికారులను, ఖాళీ ప్రదేశంలో పర్యాటక శాఖ పరంగా ఏ విధంగా అభివృద్ధి చేయవచ్చో పర్యాటకశాఖ ఎ ఈ ని నివేదిక సమర్పించాలని



ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, ఇరిగేషన్ డి ఈ పాండు నాయక్, టూరిజం ఎ ఈ మణికంఠ, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగ ప్రసన్న కుమారికి డాక్టరేట్

*సూర్యాపేట, ఆగష్టు 21, ప్రభాతవార్త*



పట్టణానికి చెందిన కల్తి నాగ ప్రసన్న కుమారి ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ, ఇస్రో చైర్మన్ నారాయణన్, యూనివర్సిటీ వీసీ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఖమ్మం జిల్లా ఇల్లందుకు చెందిన కల్తి పాపయ్యఅన సూయల కుమార్తె డిగ్రి వరకు భద్రాచలంలో చదివి ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ చేసి పీహెచ్‌డీ కూడా అక్కడే పూర్తి చేసి డాక్టర్ పట్టా అందుకుంది. ప్రొఫెసర్ నరేంద్రబాబు ఆధ్వర్యంలో పరిశోదనకు డాక్టరేట్ అందుకున్నట్లు తెలిపారు. ఆమె ప్రస్తుతం షాద్‌నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. ఆమె భర్త నాయిని పవన్ కుమార్ కన్నెమ్మ ఫౌండేషన్ స్థాపించి పేద విద్యార్థులకు ఉచితంగా పీజీ ఫిజిక్స్ ప్రవేశ పరిక్షకు కోచింగ్ ఇవ్వడంతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాల హైద్రాబాద్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆయన సతీమణి డాక్టరేట్ అందుకోవడం పట్ల ఆయనతో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## కృష్ణమూర్తి సేవలు అభినందనీయం.

*మిర్యాలగూడ. ఆగష్టు 21 ప్రభాతవార్త:*



మిర్యాలగూడ మండల సమాఖ్యలో ఇందిరా క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ గా పనిచేసి న గిరి కృష్ణమూర్తి సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. సాధారణ బదిలీలో భాగంగా ఇటీవల బదిలీపై దామరచర్ల కి వెళ్ళిన ఆయనకు మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో గురువారం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్త లు ఇం దిరా క్రాంతి పథకం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన, జీవన ప్రమాణాల పెంపు, పేదరిక నిర్మూలన, సామాజిక ఆర్థిక భద్రతతో పాటు సంఘాల సంస్తా గత నిర్మాణంగత తదితర పలు అంశాలపై మహిళలను చైతన్యపరిచి వారి ఆర్థిక ప్రగతి బా టలు వేశారన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అందిస్తున్న బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, సిఐఎఫ్ రుణాలతోపాటు జిల్లాలోని మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపారన్నారు. ఏపిఎంలు గుంటి దిలీప్ కుమార్, నిజాముద్దీన్, డీఎంజీ రవి, వినీత, రాణి రాజేష్, నాగేంద్రమ్మ, హైమావతి, మండల, గ్రామ సమాఖ్య ల బాధ్యులు తదితరులున్నారు.

## నియోజకవర్గ సాధనకు ఉద్యమించాలి

*రామన్నపేట, ఆగష్టు 21 ప్రభాతవార్త*

రామన్నపేట నియోజకవర్గ సాధన కోసం ఉద్యమించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం పిలుపునిచ్చారు. గురువారం రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన బిజెపి మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యవస్థ ఏర్పడిన 1952 నాటి నుండి నియోజకవర్గంగా ఉన్న రామన్నపేట ను డీలిమిటేషన్ లో భాగంగా నియోజకవర్గాన్ని కోల్పోవాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన కార్యక్రమం దేశవ్యాప్తంగా సర్వే చేస్తున్నట్లు ఈ అవకాశాన్ని పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు వినియోగించుకునేందుకు కలిసి రావాలని ఆయన కోరారు. ఈ ప్రాంత వాసిగా అందరిని కలుపుకొని ఢిల్లీ వరకు ఈ పోరాటాన్ని తీసుకొని వెళ్లి నియోజకవర్గం సాధించే వరకు విశ్రమించనని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ కన్నెగంటి వెంకటేశ్వర్ల చారి, కొమ్ము యాదయ్య, సింధం లింగయ్య, కట్కూరి బిక్షపతి, కూనూరు సుధాకర్, నకిరేకంటి సుదర్శన్, గుండాల అంజయ్య, ఏలూరు రవి యాదాసు లక్ష్మణ్ శుభకోటి శశి కృష్ణ చారి ,ఊట్కూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

సూర్యాపేట, ఆగస్టు21, ప్రభాతవార్త: కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా ఎస్పీ కే నర్సింహతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు లలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, మండపాలలో షార్ట్ సర్క్యూట్స్ జరగకుండా తగ్గిన జాగ్రత్తలు తీసుకోవాలని, పంచాయతీ, అధికారుల, మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని, చిన్నపిల్లలకి వృద్ధులకి నిమజ్జనం వద్ద ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, నిమజ్జనం అయిపోగానే వాహనాలు వెళ్లిపోయేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మున్సిపాలిటీలలో శోభయాత్ర ని నిర్వహించేటప్పుడు చెట్లు అడ్డు తగలకుండా కొమ్మలు తొలగించాలని, రోడ్లపై గుంటలు పుడ్చాలని, స్పీడ్ బ్రేకర్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, భక్తులకు త్రాగునీరు వసతి కల్పించాలని, నిమజ్జనం చేసే ప్రదేశాలకు రూట్ మ్యాప్ తయారు చేయాలని, నిమ్మజనం చేసే ప్రదేశాలలో వాహనాలు ప్రవేశించేందుకు, బయటికి వెళ్లేందుకు వేరు వేరు రోడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డివిజన్ స్థాయిలో, మండల స్థాయి లో ఆర్డీవోలు, డిఎస్పీలు తమ సిబ్బంది చే క్షేత్ర స్థాయి పర్యటన చేపించి తర్వాత కార్య చారణ రూపొందించుకోవాలని, ఎంపీడీవోలతో, గ్రామపంచాయతీ అధికారులతో జడ్పీ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి సమావేశం నిర్వహించి ప్రతి గ్రామంలో మండపాల వద్ద తీసుకోవాల్సిన చర్యలు అధికారులకు సూచించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పీహెచ్ సి సబ్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్ లో, అత్యవసర సేవలకు తగినట్లుగా ఏర్పాటు చేసుకోవాలని నిమజ్జనం చేసే ప్రదేశంలో హెల్త్ క్యాప్ నిర్వహించాలని ఆదేశించారు. పెద్దలందరూ యువతకు పలు సూచనలు చేస్తూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. నిమజ్జనం చేసే ప్రదేశాలలో, మండపాలలో మహిళా భద్రతకే ప్రాధాన్యత ఇస్తామని, నిమజ్జనం చేసే ప్రదేశంలో హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేయాలని, నవరాత్రులు పాటు కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ పండుగను ఆహ్లాదకర వాతావరణం లో జరుపుకునే విధంగా సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఎస్పీ కే నరసింహ మాట్లాడుతూ ప్రజలను రక్షి ంచేందుకు పోలీస్ శాఖ ముందుగా ఉంటుందని శాంతిభద్ర లకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ప్రతి ఒక్కరూ ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే దాన్ని తగినట్లుగా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది కాబట్టి పోలీస్ స్టేషన్లో గాని మొబైల్ ద్వారా గాని ఆన్లైన్లో ప్రతి మండపాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. నవరాత్రులలో ఎలాంటి సంఘటన జరగకుండా ప్రజల రక్షణ కొరకు కొన్ని నిబంధనలు ఉంటాయని, వాటిని ప్రతి ఒక్కరు పాటించాలని, ప్రతి మండపము వద్ద సీసీటీవీ ఏర్పాటు చేసుకుంటే చాలా మంచిదని, నిమజ్జనం రోజు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం సమయంలో నిమజ్జనం చేసుకుంటే అందరికీ సౌకర్యంగా ఉంటుందని సూచించారు. నిమజ్జనం రోజు డ్రైవర్లు ఒక వాహనానికి ఒక్క డ్రైవర్ని ఉంచుకోనేలా అదేవిధంగా మందు తాగకుండా, మొబైల్ ఉపయోగించకుండా, నెమ్మదిగా వాహనం నడిపే విధంగా చూడాలని, ఆరోజు కచ్చితంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటిస్తూ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ పండగ ఉన్నత్యాన్ని పెంపొందించేలా చూడాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.

# ప్రశాంత వాతావరణంలో వేడుకలను నిర్వహించుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**

**భువనగిరి ,ఆగస్టు 21 ప్రభాతవార్త :**

ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, మిలాద్‌ఉన్‌నబీ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన శాంతి సమావేశ కమిటీ లో డిసిపి ఆకాంక్ష యాదవ్, ఏసిపి రాహుల్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, మిలాద్‌ఉన్‌నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కలెక్టర్, డిసిపి సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. మిలాద్ ఉన్‌నబీ, గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపటాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్పీ ట్రాన్స్ కో ,ఇరిగేషన్, ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్, మత్స్యశాఖ ఫైర్, మున్సి పాలిటీ, గ్రామపంచాయతీ అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. గణేష్ ఉత్సవాలకు కనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ల మరమ్మతులు, శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని తో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు. గతేడాది తరహాలోనే ఈసారి కూడా వినాయక నిమజ్జనం, మిలాద్‌ఉన్‌నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నందున భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు



కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి, ఆ శాఖ సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను అమర్చుకోవాలని ఎస్పీ ట్రాన్స్కో అధికారులకు తెలిపారు.. వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియ అయిపోయే వరకు అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం, , తాగునీరు, బారికేడింగ్, ట్రాఫిక్ క్రమబద్దీకరణ, పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు, వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి ఏవైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలని, ప్యాచ్ వర్క్ చేపట్టి రోడ్లపై ఏర్పడిన గుంతలను మూసివేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.చెరువుల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డిసిపి ఆకాంక్ష యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలని సూచించారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.భారీ శబ్దాల వల్ల, హాస్పటల్లో ఉన్న పేషెంట్లు, చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద డీ.జె సౌండ్లను నిషేధించడం జరిగిందని డి సి పి తెలిపారు. నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్ లను తయారు చేయాలన్నారు.మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా మండపాల వద్ద రాత్రి సమయంలోనూ నిర్వాహకులలో ఎవరో ఒకరు తప్పనిసరిగా బస చేయాలని సూచించారు. నిమజ్జనం చేసే విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండాచూసుకోవాలన్నారు. నిమజ్జనానికి తరలించే వాహన డ్రైవర్లు నైపుణ్యం కలిగి ఉండాలన్నారు.ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సమన్వయం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. మండపాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలన్నారు.నిర్వాహకులు కూడా గణేష్ మండపాల వద్ద ఎవరికి వారు సి.సి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు.మంటపాల వద్ద నిర్వాహకులు రాత్రి వేళల్లో తప్పనిసరిగా ఉండాలని అన్నారు. శోభాయాత్ర ప్రశాంతంగా సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ప్రతి మండపం వద్ద పోలీసులను నియమిస్తామని అన్నారు. ఏసీబీ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ ఏమైనా సమస్యలు వస్తే మా దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించడానికి పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో మీటింగ్ లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సి పాలిటీ, గ్రామపంచాయతీ పరిధిలో జరిగే గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ర్యాలీలు జరిగేటప్పుడు మందోబస్తు కోసం ఇంటిమేషన్ ఇవ్వాలన్నారు. గ్రంథాలయం చైర్మన్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక గా వేడుకలు జరిగేలా మా వంతు సహకారం అందిస్తామన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి వివిధ శాఖల అధికారులు, గణేష్ మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లాలో తీవ్రంగా యూరియా కొరత

**రైతులు రోడ్లు ఎక్కుతున్న పట్టించుకోని మంత్రులు..**

**కమీషన్లను తీసుకుని అక్రమంగా సంపాదిస్తున్న మంత్రులు..**

**మాజీమంత్రి గుంత కండ్ల జగదీశ్ రెడ్డి**

**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 21 :**

నెల రోజులుగా నల్లగొండ జిల్లాలో యూరియా కొరత తీవ్రంగా వేదిస్తుందని ఇది ఇంకా తీవ్రమయ్యే ప్రమాదం ఉందని, రైతులు నిద్రాహారాలు మాని లైన్లలో చెప్పులు పెట్టుకుని అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎకరానికి రూ.20 వేల పెట్టుబడి పెడితే ఒక్క బస్తా యూరియా మీద దిగుబడి ఆధారపడి ఉంది. కానీ ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదని మండిపడ్డారు. కేసీఆర్ వేసవిలోనే



గోదాముల్లో ఎరువులు నిల్వ చేసి పెట్టేవారని వ్యవసాయ రంగంపై రెగ్యులర్ రివ్యూ చేస్తూ రైతుల ఇబ్బందులు పడకుండ జాగ్రత్త పడేవాళ్లమని గుర్తు చేశారు. ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసేందుకు కమీషన్లు తీసుకుంటున్నారని విమర్శించారు. ఢిల్లీకి 52 సార్లు వెళ్లిన సీఎం కనీసం ఎరువులు తేలేవా? అని ప్రశ్నించారు. పోలీసులతో పహరా, లాఠీఛార్జ్ లతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారని ఢిల్లీకి వెళ్లి కాళ్లు పట్టుకుని పదవులు తెచ్చుకునే కాంగ్రెస్ నేతలకు రైతులను కాళ్లు పట్టుకునే దుస్థితికి తెచ్చారని ధ్వజమెత్తారు. నల్లగొండ నియోజకవర్గంలో మంత్రి పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఇద్దరూ మంత్రులు ఉండి కూడా జిల్లాపై కనీసం రివ్యూ చేయలేదన్నారు. మంత్రుల తీరుతో నల్లగొండ జిల్లా ప్రతి రంగంలో తిరోగమనంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ నియోజకవర్గంలో సాగు నీళ్ల కోసం రైతులు రోడ్డు ఎక్కుతుంటే మంత్రులు సిగ్గు పడాలన్నారు. మంత్రికి చేత కాక అధికారులతో తప్పుడు పద్ధతుల్లో ప్రకటనలు చేయిస్తున్నారని తెలిపారు. కొరత లేదని తప్పుడు ప్రకటనలు చేసే అధికారులు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. మంత్రుల బాధ్యతను మీరు నెత్తిన వేసుకుని ఇబ్బందులు పడొద్దని సూచించారు. అధికారుల ప్రకటన నిజం అయితే రైతులు ఇవ్వాళ కూడా ఎందుకు క్యూ లైన్ల లో ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా రైతులు ప్రభుత్వం మెడలు వంచేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కటికం సత్తయ్య గౌడ్, చీర పంకజ్ యాదవ్, మాలే శరణ్య రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, అయితగోని యాదయ్య, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, దేప వెంకట్ రెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, గుండెబోయిన జంగయ్య, వనపర్తి నాగేశ్వరరావు కందుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## నానో యూరియా వాడకంతో ఎన్నో ప్రయోజనాలు

**ఆలేరు ఆగస్టు 21 ప్రభాతవార్త**

ఆలేరు మండలంలోని బహదూర్ పేట గ్రామం లో రైతులకు నానో యూరియా వాడకం పైన జిల్లా వ్యవసాయ అధికారి వెంకట రమణా రెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నానో యూరియా వాడడం వలన కలిగే ప్రయోజనాలు, నానో యూరియా వాడే విధానము గూర్చి రైతులకు అవగాహన కల్పించామని, నానో యూరియా పైన రైతులకు గల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. 45 కిలోల యూరియా బస్తాకు 500 మిల్లీ లీటర్ల నానో యూరియా సమానం. రేటు కూడా దాదాపు సమానమే. పంటల మీద యూరియా చల్లితే సగం నత్రజని మాత్రమే మొక్కలకు చేరుతుంది. మిగిలిన యూరియా నేల, నీటిలో కలిసి కాలుష్యాన్ని పెంచుతుంది. అదే నానో యూరియాను స్ప్రే చేయడం ద్వారా నత్రజని నేరుగా మొక్కలకు చేరుతుంది. నానో యూరియా వాడడం ద్వారా యూరియా వినియోగాన్ని 25 నుంచి 40 శాతం తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. పంట దిగుబడిని కూడా బాగా పెంచుతుంది.ద్రవ రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉంటుంది. పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉండడమే కాకుండా రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుంది తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏఈవోలు శాలిని శివకుమార్,రైతులు స్వామి,రాజు, వినయ్ మల్లయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట దేవస్థానంలో నిత్యాకల్యాణం

**పచ్చతోరణం.నిత్య సుదర్శన నారసింహ హోమం కార్యక్రమాలు...**

**యాదగిరిగుట్ట ఆగస్టు 21 ప్రభాతవార్త**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో గురువారం నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ మండపంలో సుదర్శన నరసింహ హోమం అనంతరం పేద మంత్రోచ్చారణ మంగళ వాయిద్యాల మధ్య లక్ష్మీ నారసింహుని అమ్మవారుల కళ్యాణాన్ని నిర్వహించారు.విశ్వక్ కేసన్న ఆరాధన రక్షాబంధనం మాంగల్య ధారణ తలంబ్రాల కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు తమ భక్తి భావాన్ని చాటుకున్నారు,దివ్యక్షేత్రంలో నిత్య సుదర్శన నారసింహ హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆలయం మొదటి ప్రాకార మండపంలో విష్వక్సే నారాధన,పుణ్యాహవాచనం నిర్వహించి అగ్ని ప్రతిష్ట గావించిన ఆలయ అర్చకులు,అనంతరం సుదర్శన నారసింహుడిని కొలుస్తూ హవనం చేశారు.100 సుదర్శన శతకాలను పఠిస్తూ ఆహుతులు జరిపారు. స్వయంభూ నారసింహుడికి నిత్యోత్సవాలు ఘనంగా జరిగాయి.తెల్లవారుజామున బ్రహ్మీ ముహూర్తంలో సుప్రభాత సేవతో స్వయంభూ నారసింహుడిని మేల్కొలిపిన అర్చకులు తిరువారాధన, ఉదయం ఆరగింపు చేపట్టారు. అనంతరం పంచామృతాలతో అభిషేకం జరిపారు.ఈ సందర్భంగా భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం కల్పించారు.ఒక్కరోజు వివిధ విభాగాల ద్వారా వొచ్చిన ఆదాయం రూ" 25,63,924,00 వచ్చాయని ఆలయ అధికారులు సూచించారు...

# యాదగిరిగుట్ట దేవస్థానంలో నిత్యాకల్యాణం పచ్చతోరణం

నిత్య సుదర్శన నారసింహ హోమం కార్యక్రమాలు

**యాదగిరిగుట్ట ఆగస్టు 21 ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి ఆలయంలో గురువారం నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ మండపంలో సుదర్శన నరసింహ హోమం అనంతరం వేద మంత్రోచ్ఛారణ మంగళ వాయిద్యాల మధ్య లక్ష్మీనృసింహుని అమ్మవారుల కళ్యాణాన్ని నిర్వహించారు. విశ్వక్సేన ఆరాధన రక్షాబంధనం మాంగల్య ధారణ తలంబ్రాల కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తమ భక్తి భావాన్ని చాటుకున్నారు, దివ్యక్షేత్రంలో నిత్య సుదర్శన నారసింహహోమం అత్యంత వైభవంగా నిర్వహించారు.





ఆలయం మొదటి ప్రాకార మండపంలో విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం నిర్వహించి అగ్ని ప్రతిష్ఠ గావించిన ఆలయ అర్చకులు, అనంతరం సుదర్శన నారసింహుడిని కొలుస్తూ హవనం చేశారు. 100 సుదర్శన శతకాలను పఠిస్తూ ఆహుతులు జరిపారు. స్వయంభూ నారసింహుడికి నిత్యోత్సవాలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున బ్రహ్మీముహూర్తం లో సుప్రభాత సేవతో స్వయంభూ నారసింహుడిని మేల్కొలిపిన అర్చకులు తిరువారాధన, ఉదయం ఆరగింపు చేపట్టారు. అనంతరం పంచామృతాలతో అభిషేకం జరిపారు. ఈ సందర్భంగా భక్తులకు స్వామి వారి నిజరూప దర్శనం కల్పించారు. ఒక్కరోజు వివిధ విభాగాల ద్వారా వొచ్చిన ఆదాయం రూ" 25, 63,924,00 వచ్చాయని ఆలయ అధికారులు తెలిపారు .

# వయోవృద్ధుల సంక్షేమం మనందరి బాధ్యత

క్షత్రం చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి రామాంజనేయులు

**అనంతగిరి ఆగష్టు 21 ప్రభాతవార్త:**



వయోవృద్ధుల సంక్షేమం మన అందరి బాధ్యతని, రాబోయే తరాలకు మంచి మార్గాలను బోధించే ప్రతి ఇంట్లో వృద్ధులను కాపాడుకోవడం తోపాటు వారిని గౌరవించాల్సిన అవసరం మన అందరిపై ఉందని క్షత్రం చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధి రామాంజనేయులు అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామంలో క్షత్రం చారిటబుల్ ట్రస్ట్ నేతృత్వంలో క్షత్రం ఆరోగ్య సేవ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం క్షత్రం ఫౌండేషన్ ప్రతినిధి రామాంజనేయులు మాట్లాడుతూ క్షత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ రెడ్డి గారి మార్గదర్శకత్వంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. వృద్ధులు సమాజానికి ఇచ్చే అనుభవం, వారి జ్ఞానం నేటి యువతరానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. వృద్ధులను గౌరవిస్తేనే సమాజ బలం పెంచుతుందని తెలిపారు. వృద్ధుల అనుభవం సమాజానికి ఓ ధనం అన్నారు. వారిని ఆదరించడం మనందరి బాధ్యత అన్నారు. అదేవిధంగా గ్రామ ప్రత్యేక అధికారి అందే సతీష్ వృద్ధులకు లభించే సంక్షేమ పథకాలను వివరించారు. ఆరోగ్య సేవ ప్రాజెక్టు వైద్యాధికారి డాక్టర్ కిరణ్ మై మాట్లాడుతూ వృద్ధాప్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. క్రమం తప్పని వైద్య పర్యవేక్షణ అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో క్షత్రం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రాము, పీసిజి గౌతమ్ రెడ్డి, స్థానిక కార్యదర్శి స్వాతి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మోతీలాల్, ఉపాధ్యాయురాలు శ్రీదేవి, ఏఎన్ఎం కళ్యాణి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్ గంగా, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా వాడకంతో ఎన్నో ప్రయోజనాలు

**ఆలేరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:**



ఆలేరు మండలంలోని బహదూర్ పేట గ్రామం లో రైతులకు నానో యూరియా వాడకం పైన జిల్లా వ్యవసాయ అధికారి వెంకట రమణా రెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నానో యూరియా వాడటం వలన కలిగే ప్రయోజనాలు, నానో యూరియా వాడే విధానము గుర్చి రైతులకు అవగాహన కల్పించామని, నానో యూరియా పైన రైతులకు గల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. 45 కిలోల యూరియా బస్తాకు 500 మిల్లీ లీటర్ల నానో యూరియా సమానం. రేటు కూడా దాదాపు సమానమే. పంటల మీద యూరియా చల్లితే సగం నత్రజని మాత్రమే మొక్కలకు చేరుతుంది. మిగిలిన యూరియా నేల, నీటిలో కలిసి కాలుష్యాన్ని పెంచుతుంది. అదే నానో యూరియాను స్ప్రే చేయడం ద్వారా నత్రజని నేరుగా మొక్కలకు చేరుతుంది. నానో యూరియా వాడడం ద్వారా యూరియా వినియోగాన్ని 25 నుంచి 40 శాతం తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. పంట దిగుబడి కూడా బాగా పెంచుతుంది. ద్రవ రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉంటుంది. పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉండడమే కాకుండా రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏఈవోలు శాలిని శివకుమార్, రైతులు స్వామి, రాజు, వినయ్ మల్లయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో వైభవంగా బోనాల పండుగ

**తుర్కపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామం పోచమ్మ బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలందరూ బోనాలను అమ్మవారితో సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, గోనే జహంగీర్, కొండ్ర ముత్యాలు, అప్పల మల్లేష్, బట్టు శ్రీనివాస్ ,ఎండి ముక్తార్ భాష, ఉప్పర్ లక్ష్మయ్య బండ్ల స్వామి, నల్ల రవీందర్ ,బుద్ధి నర్సింహులు, పూజారి వెంకటరామ్, ఇరగదీడ్ల ఎల్లయ్య, తూటి లచ్చయ్య, ధర్మారం యాదయ్య, కిరణ్, సింగం అశోక్, శివరాత్రి జహంగీర్, తొలిచుక్క కుమార్ స్వామి తొలిచుక్క వెంకన్న నర్సయ్య, గోనే దుర్యాసులు, కొన్నె దుర్యాసులు, గోనే గణేష్ ,మద్దూరు మల్లేష్, సింగం స్వామి ,గోధుమ కుంట నరసింహులు, గోధుమ కుంట రాములు, గోధుమ కుంట మురళి,, గోధుమ కుంట వెంకటేష్, గోధుమ కుంట గణేష్ ,గ్రామస్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముగిసిన ముత్యాలమ్మ జాతర

***హుజూర్ నగర్ టౌన్, ఆగష్టు 21, ప్రభాతవార్త :***

హుజూర్ నగర్ పట్టణంలో ఉన్న కనకదుర్గమ్మ దేవాలయం లో గురువారం ముత్యాలమ్మ జాతర ఉత్సవ పూజలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని కనకదుర్గమ్మ అమ్మ వారికి నైవేద్యం ఫలహా రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. జాతర సందర్భంగా ప్రత్యే కంగా రైతులు ప్రభలతో దేవాలయం చుట్టూ ప్రదక్షి ణలు చేసి కోర్కెలు తీర్చ మని, చల్లగా చూడాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రముఖులు మహిళా భక్తులు, ఇతర భక్త బృందం పాల్గొన్నారు

## పంచముఖి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం


**తుర్కపల్లి, ఆగస్ట్ 21, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని శ్రీ రామాలయం పక్కన పంచముఖి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమాన్ని విగ్రహ దాత కోల సుగుణమ్మ ఆంజనేయులు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ పాండురంగ ఆశ్రమ వేద పండితుల ఆధ్వర్యంలో గురువారం స్థాపిత దేవత హవనం, మూల మంత్ర జపం, కుంభాభిషేకం, గర్తసంస్కారం, యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు అప్పల సత్యనారాయణ శర్మ ,అప్పల గోపాల శర్మ, అప్పల రాధాపతి శర్మ, అప్పాల భవానంద శర్మ, గోపరాజు సత్యం, గోపరాజు ప్రణయ్, గోపరాజు ప్రణీత్ ,రఘు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సాపురంలో ఉచిత వైద్య శిబిరం

**రాజాపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త:**



రాజాపేట మండలంలోని నర్సాపూర్ గ్రామం లో స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్‌అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. 35 మందిని పరీక్షలు చేసి తగు సూచనలు ఇచ్చి ఉచితంగా మందులు అందజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమల నివారణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ చందన, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వహీదున్నిసా, హెల్త్ సూపర్ వైజర్ ప్రేమలత, ఏఎన్ఎం దయామని ఆశాలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి గౌటె లక్ష్మణ్ సాయం

**రాజాపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త:**



గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన పెంట రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన గౌటె లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో మిత్రులు బిర్రు లవన్, గౌటె దశరథ, మల్లేష్, వరిమడ్ల కనకయ్య, రమేష్, గౌటె ప్రశాంత్, గౌటె కృష్ణ, గౌటె అరుణ్, గౌటె భాస్కర్, ఎనబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు మండల విద్యార్థి ఎంపిక

**మునగాల, ఆగస్టు 21 ,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఆకుపాముల గ్రామానికి చెందిన పోలంపల్లి. వసంత్ గౌడ్ జాతీయ స్థాయి అండర్ 14 క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. ఏలూరు లో జరిగిన అండర్ 14 హైదరాబాద్ రీజియన్ నవోదయ విద్యా సమితి క్రికెట్ సెలక్షన్లలో అద్భుతమైన ఆట కనబరిచారు. ఈ క్రికెట్ సెలక్షన్లలో కర్నాటక, కేరళ, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులు పోటీ పడగా పోలంపల్లి వసంత్ గౌడ్ అద్భుతమైన ఆట ప్రదర్శన చేసి 15 రోజుల రీజినల్ క్రికెట్ శిబిరానికి ఎంపిక అయ్యారు. ఆ క్రీడల్లో మరోసారి తన ప్రతిభను రుజువు చేసుకొని ఆగస్టు నెల లో హర్యానా రాష్ట్రంలో ప్రారంభమయ్యే నవోదయ క్రీడా సమితి జాతీయ క్రికెట్ పోటీలకు 2025 ఎంపిక కావడం గర్వకారణంగా ఉందన్నారు. విజయానికి తన తండ్రి పోలంపల్లి సురేష్, కోదాడ క్రికెట్ అకాడమీ కోచ్ షేక్ సిద్దిక్ శ్రమ, ఎన్ వి ఎస్ నల్గొండ పాఠశాల అందిన సహకారం ప్రధాన కారణమని పోలంపల్లి .వసంత్ తెలిపారు. బీసీ విద్యార్థి సంఘం తరపు నభవిష్యత్తులో వసంత్ గౌడ్ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తన ఆటను కనబరిచి గ్రామానికి మండలానికి, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టాలని ఆకాంక్షిస్తున్నాము. వసంత్ గౌడ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయిన సందర్భంగా బీసీ విద్యార్థిసంఘంరాష్ట్ర ఉపాధ్యక్షుడుపోలంపల్లి సుధాకర్‌గౌడ్ అభినందించారు.

## పక్షం రోజులు కావస్తున్నా రిపేరుకు నోచుకోని ట్రాన్స్ఫార్మర్

**రాజాపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త:**



రాజాపేట మండలం బొందుగుల గ్రామ రెవెన్యూపరిధిలోని వ్యవసాయ విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ చెడిపోయి పక్షం రోజులు కావస్తున్నప్పటికీ విద్యుత్ అధికారులు పట్టించు కోవడం లేదని రైతు మర్ల నాగరాజు ఆరోపించారు. గురువారం ఆయన వివరాలు చెబుతూ సంబంధిత విద్యుత్తు లైన్ మెన్ స్పందించడం లేదని దీంతో రైతులు నష్టపోతున్నట్లు చెప్పారు. ఫోన్ ద్వారా కూడా అందుబాటులో లేదన్నారు. వెంటనే కలెక్టర్ స్పందించాలని కోరారు.